
భక్తి యోగం

భక్తి తత్త్వము




ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

సాధన గ్రంథ మండలి, 37.

భక్తి తత్త్వము

గ్రంథకర్త

శ్రీ నిర్వికల్పానంద స్వామి

ప్రకాశకులు

సాధన గ్రంథ మండలి, తెనాలి.

వెల. రు 0–12–0

ఓమ్

ప్రవేశిక

అనాదికాలమునుండి భారతదేశము ఆధ్యాత్మిక సంపదకు ప్రసిద్ధినందినది. భౌతికసంపదల నొకింత అనుభవించి తద్ద్వార మున ఆత్మతృప్తి అసంభవమని [illegible]ంచి నప్పుడే, ఆధ్యాత్మిక గవేషణ. సహజ సంస్[illegible]కలనారిమాట వేరు. ఒకటి రెండువందల ఏండ్లక్రింద ఈ దేశము సిరి కాలవాలమై పర దేశములవారికి కన్నుకుట్టుటకు కారణమగుట నిన్న మొన్నటి చరిత్ర. పరితృప్తితో సామాన్యభోగముల ననుభవించుచు జీవితమును గడుపుటకు అవకాశము, ధారావాహికమగు సంప్ర దాయ పరంపర, ప్రకృతియొక్క ఆనుకూల్యము. ఈ మూడును గలసి జ్ఞాన, భక్తి, కర్మ, రాజయోగములను సాధించిన మహా పురుషులను, శాస్త్రగ్రంథములను మన కపారముగ ప్రసాదించి నవి. ఏఒక్కరును ఒక జీవితమున చదివి ముగింప జాలనన్ని ఆధ్యాత్మిక గ్రంథములు ముద్రితములును అముద్రితములును భారతదేశ భాషలలో కలవు.

వర్తమాన వైచిత్ర్యమేమన: కాలపురుషుడు కబళిం పగలిగినన్ని గ్రంథములను కబళింపగా, వివిధరాష్ట్రములలోని వారు ముద్రింపగలిగినన్ని గ్రంథములను ముద్రించుకొనగా, ఆంధ్రులకు గ్రంథముల నామపరిచయమైన లేకున్నది. ప్రతి విషయమునకును కారణముగనో, నిష్కారణముగనో మనము దుమ్మెత్తిపోయు ఆంగ్లేయులు ప్రాయికముగ ప్రతిగ్రంథమును

ఎన్నియో అనువదించుకొని తత్సారము నవగత మొనర్చుకొని నారు. అంతియకాదు: సరిగా మనదేశమున నానక్, కబీర్, దాదూ మున్నగు భావసాధకులు జన్మించిన కాలముననే పాశ్చాత్యభూములలోగూడ తత్తుల్యులగు మహాపురుషు లుద్భవించి యుండిరి. వారి బోధనలు జీవితచరిత్రలు మనకింకను సరిగ తెలియవు. అయినను ఈ విషయము ఆధ్యాత్మికవిషయ ముల సార్వభౌమ ప్రకృ[illegible] విశ్వ[illegible]ముగనే, వ్రేలెత్తి చూపు చున్నది.

విదేశములలో భారతదేశముయొక్క గౌరవము ఆధ్యాత్మిక శేముషిని పురస్కరించుకొనియే. వారికి మనము యాంత్రిక విద్యను నేర్పలేము కదా! సంప్రదాయధార విచ్ఛిన్నము గాకుండ ఈ కలికాలములోగూడ భారతదేశమున సిద్ధులగు మహాపురుషులు జన్మించుచుండుటయే పరాయివారిని డిల్లవడ చేయుచుండిన వింత. అస్తు,

ఈ ఆధ్యాత్మిక వికాసము అంతర్ముఖునకే లభింపగలదు. ప్రస్తుతము సంఘముననుండు పరిస్థితులు విచారమునేగాక విస్మయమునుగూడ కలుగ జేయుచున్నవి. దారిద్ర్యమొకవంక శరీరమును పీడించుచుండ, దైనిక వార్తాపత్రికలు, రేడియోయంత్రములు, సినిమాలు చిత్తవైకల్యమును సమకూర్చుచు ఉభయభ్రష్టత్వము నాపాదించుచున్నవి. చిత్తవినోదకరములను ఆ పాత భ్రమను కల్పించెడి ఈ త్రి—కరణములు, మనస్సునెంతగ కలంబెదచేయు చున్నవో, వయోవృద్ధుల నడిగిన విశదము కా గలదు.

అలడోస్ హక్స్లే, ఈషర్ వుడ్, సోమర్ సెట్ మాగమ్ వంటి సుప్రసిద్ధ ఆంగ్లసాహిత్యవేత్తలు చనుబాలతో తమకు నూరిపోయబడిన పాశ్చాత్యనాగరికతను, ఉపర్యుక్త త్రికరణ సమేతముగ, తిట్టిపోయుచు భారతీయ తత్త్వసిద్ధాంతముల వైపునకును — సార్వభౌమ ధర్మమువైపునకును — దృష్టి మరల్పుడని ఉద్ఘోషించుచుండ, మన [illegible]శంఖారావతుల్యముగ నుండినది. రెండు మహా[illegible]ముదము[illegible] తీరు చవి చూచినను, దివాంధమునే యనుకరించుచున్నాము.

ఇట్టి పరిస్థితులలో యోగచతుష్టయముయొక్క అధ్యయన ప్రచారాచరణముల యావసరమెంతగనున్నదో వేరుగ చెప్ప నక్కరలేదు. సహస్రదళయుతమగు భక్తికమలమునందలి, ఒక్క దళమును సంగ్రహించి ఆంధ్ర మహాజనులను ఏతత్సువాసనా వృష్టులుగ నొనర్ప ప్రయత్నించుచున్నాను. ఈ ప్రయత్న ఫలముగ మిగిలిన దళముల నెవరైనను సంగ్రహింప దొరకొనిన నాపరిశ్రమ సాఫల్యమండిత మగును.

ఈ పుస్తకమున అత్యంత సంగ్రహముగ మొదట నారదుడు ప్రవచించిన భక్తి వివృతమైనది. భక్తియనగనే ఏదో యొక పిచ్చియను భావమును తొలగించుటకై, ద్వితీయదళమున భక్తితత్త్వము వివరింపబడినది.

తృతీయదళము కొరకు: సాధకదృష్ట్యా చూచినయెడల శ్రీ చైతన్యమహాప్రభువులవారి యనంతర మింతవరకు నూతన ఉపాయములను బెట్టినవారు లేరు: ఇది చైతన్యయుగమే ఇంకను.

కనుక, ఆ యవతారపురుషుని సంస్మరించుకొనుచు గ్రంథమును ముగించినాను.

వచనభాగము వెనుక భారతిలోను, పద్యభాగము గృహలక్ష్మిలోను ముద్రితమైనది. భక్తినే జీవితసర్వస్వముగ దలచువారి వీలునిమిత్తము పునర్ముద్రితమగుచున్నది.

కాలవైచిత్ర్యమును కూడ లెక్క జేయక ఆధ్యాత్మికభావములనే ప్రచారము చేయ సమకట్టి ఏటికెదురీదుచున్న ఉత్తముడు శ్రీ బులుసు సూర్యప్రకాశశాస్త్రిగారు! అనంతకరుణామయుడగు భగవంతుడు ఆయనననుగ్రహించుగాక — ఇదే నా ప్రార్థన.

శ్రీరామకృష్ణమఠం.
భువనేశ్వర్, ఒరిస్సా.
4-8-50

శ్రీ నిర్వికల్పానంద స్వామి.

నివేదన

ప్రాచీనకాలమునుండియు ఆధ్యాత్మిక సాధన సంపదల కాలవాలమయినది మన భారతభూమి. కాలప్రభావానుకూలముగ మానవుల చిత్తప్రవృత్తులు మారుచుండును. ఐనను తన మానవత్వమును సఫలము చేసికొనినవాఁడె మానవుఁడు. వాని జన్మయె ధన్యము. మానవ జీవిత సాఫల్యమున కుపకరించు ఉత్తమ గ్రంథముల ప్రచురించి ప్రచారము చేయుటే మా మండలి ముఖ్యోద్దేశము, మా అభిప్రాయమును గమనించి మా గ్రంథముల తిలకించి మాకృషికి సర్వవిధముల తోడ్పడగలందులకు సహృదయుల నందరిని ప్రార్థించు చుంటిమి.

నేము కోరినతోడనే 'భక్తితత్త్వము'ను మామండలిలో నొకపుష్పముగ ప్రకటించుట కంగీకరించి మాకొసగిన, పూజ్యపాదులు శ్రీ నిర్వికల్పానందస్వామి వారికి మా కృతజ్ఞతాపూర్వక ధన్యవాదములు.

తెనాలి.
1950, ఆగష్టు

సంపాదకులు:
సాధన గ్రంథ మండలి.

వి ష య ము

1. ప్రథమదళము — భక్తితత్త్వము
2. ద్వితీయదళము
(భక్తిభావనరసవిచారము)
3. తృతీయదళము
(శ్రీ చైతన్యుని సంస్మరణ)

భక్తితత్త్వము

ప్రథమ దళము

లీలావిలాసినే భక్తిమంజరీ లోలుపాలినే
మాధుర్యసార్వజ్ఞ్యనిధయే గోకులానంద తే నమః.

(విశ్వనాథ చక్రవర్తి)

మనకు లభ్యములగు ప్రాచీన భక్తిశాస్త్రగ్రంథములలో నారదభక్తిసూత్ర మొక ఉత్కృష్టగ్రంథము. నారదు డీ గ్రంథమున భక్తి'తత్త్వము'ను గురించి ఎక్కుడుగ ఆలోచింపక పోయినను, సాధనను విశదముగ నుడివియుండుటను కనగలము. కనుక, భక్తిపథము ననుసరించువారు దీనిని విశేషముగ సమాదరించుచున్నారు. సాధనామూర్తియగు శ్రీ రామకృష్ణపరమహంస ఈశ్వరదర్శన పిపాసువులగువారికి నారదీయభక్తియే ఈ కలియుగమున శ్రేష్ఠమని వచించుచుండెడివాడు.

పూర్వ మీ దేశమున విద్య గురుపరంపరాక్రమముగ ఉపదిష్ట మగుచుండెడిది. శిష్యుని సుఖబోధకై శాస్త్రము లన్నియు సూత్రరూపమున సంగ్రహింప బడెడివి. అల్పాక్షరములలో అసందిగముగ సారతత్త్వమును దెల్పుటయే వీని విశేషము. ఇట్టిదే నారదుని సూత్రగ్రంథము. ఇందు పది అధ్యాయములుగ విభజింపబడిన ఎనుబదినాలుగు సూత్రము లున్నవి.

తదితరసూత్రములకువలె దీనికి భాష్యముగాని టీకగాని యున్నట్లగుపించదు. సూత్రము లత్యంత సరళములును, విశదము లును అయియుండుటే దీనికి గారణము కావచ్చును. మద్రాసు రామకృష్ణమఠమువారు ప్రచురించిన ఆంధ్రానువాద మొకటి యున్నది. ఆంగ్ల-అనువాదము కూడకలదు.

ఈశ్వరుని ప్రతి పరమప్రేమయే భక్తియని నారదుడు నిర్దేశించియున్నాడు. ఈభక్తి అమృతస్వరూపము.

ఇంత కెక్కుడుగ నారదుడు భక్తిని గురించి చెప్పలేదు. బహుశః చెప్పజాలకపోయియుండవచ్చును. తరువాత "మూగ రుచియొక్క అనుభవమును చెప్పజాలనట్లు, ప్రేమస్వరూపమును గూడ నోటితో చెప్పజాలము." అనెను.

వర్ణన ప్రత్యక్షపరముగగాని, పరోక్షముగగాని యుండ వచ్చును. ప్రత్యక్షవర్ణన అసంభవ మగుటవలన నారదు డొనరించిన పరోక్షవర్ణన ననుసరించి ఏవస్తువును బొందిన మనుష్యుడు సిద్ధు డగునో, అమృతు డగునో, తృప్తు డగునో అదియే భక్తి. ఏ వస్తువును బొందిన మనుష్యు డిక నద్దానిని గోరకుండునో, దేనికొఱకు శోకింపకుండునో, ఎవరినిగాని ద్వేషింపకుండునో, జగత్తునందలి మఱేవస్తువునైన పొందిన ఆనందము బొంద కుండునో, లేక ఎద్దానినైన పొంద నుత్సహింపడో అదియే భక్తి. దేనిని గ్రహించిన మనుష్యుడు మత్తుడును, స్తబ్ధుడును, ఆత్మారాముడును నగునో నయ్యదియే భక్తి.

ఈ భక్తియం దెట్టికోరికయు యుండజాలదు. ఏలయన, నియ్యది నిరోధస్వరూపము.

లోకప్రాప్తములగు వస్తుజాలమునుండి ఒకానొక ఉత్కృష్టతమవస్తువును గ్రహించినను, ఈ భక్తిలక్షణము లన్నియును దానియందు వర్తింపజాలవు. భోగవాసనా పరిచాలితులగు కొందఱికి అభీప్సితవిషయము తాత్కాలికముగ తాదృశమని తోచినను, ఆ భ్రమ నశించు దిన మచిరముననే అరుదెంచును. కనుక, భక్తి అలౌకికమగు అపూర్వవస్తువు.

సామాన్యముగ మనము శాస్త్రవిధులను సాంఘిక నియమముల ననురించి నలుపుచుందుము. మనుష్యుడీ భక్తిని బొందిన సాంఘిక శాస్త్రీయవిధులను దాటిపోవును: అప్పుడీ నియమము లాతని మనస్సును అరికట్టజాలవు. అతడు లౌకిక శాస్త్రీయ విషయములను పరిత్యజించును. నారదీయపరిభాషలో నీ త్యాగమే నిరోధము. భక్తిని బడసిన మనుష్యుడితర ఆశ్రయముల నన్నిటిని పరిత్యజించి, హృదయము నీశ్వరుని కొఱకే సమర్పించును. ఇతర విషయములలో నాతడుదాసీనుడగును. భక్తికి సాహాయ్యకరములగు లౌకిక శాస్త్రీయానుష్ఠానములను గ్రహించుట కాతని కభ్యంతరము లేదు కాని, తదితరవిషయములను సంపూర్ణముగ త్యజించును.

భక్తి లక్షణమును వర్ణించు సందర్భమున నారదుడు ఇతరాచార్యుల అభిప్రాయములనుగూడ పేర్కొనినాడు. అందు పూజాదుల అనురాగమే భక్తియని పరాశరుడు. భగవత్కథానురాగమే భక్తియని గర్గుడు. విరోధహీనమగు ఆత్మరతియే భక్తియని శాండిల్యుడు. కాని, నారదుడు ఈశ్వరునియందు సమస్త ప్రాపంచికవిషయములను సమర్పించుటయు, ఆయనను విస్మరిం

చూటవలన పరమవ్యాకులత కలుగుటయు అను విషయములనే భక్తిలక్షణములని నిర్వచించి, తన అభిప్రాయమును తేటబఱచెను.

అయిన, నారదునకు ప్రాచీనాచార్యులయందు విశ్వాసము లేదా అను ప్రశ్న జనింపవచ్చును. గౌరవము లేక పోలేదు. ఈలక్షణముల నాతడు భక్తిని ఏకాదశధా విభజించినచోట అంతర్గత మొనర్చుకొనియే యున్నాడు. కేవలము పూజాదుల అనురాగమని కోరకున్న, అది క్రియాకలాపము అనబడు యాంత్రిక నియమమున అబద్ధమై యుండిపోవు నను భయమున్నది. ఒకడా జీవితము ఈ క్రియల నొనర్చుచుండినను, చిత్తశుద్ధి కలుగక పోవచ్చును. అతడు 'జయించితిని' అని భ్రమపడ వచ్చును. ఇట్లే కథాదుల అనురాగ మనిన నయ్యది కేవలము శ్రవణముతోడనే పరిసమాప్తము కావచ్చును. ఆత్మరతి శుష్క-జ్ఞాన విచారముగ తేలిపోవచ్చును. కనుక నారదుడు ఏతద్దోష విరహితమగు లక్షణమును నిర్దేశించి, ఇట్లగుట సంభవమా? అను శంకను లేవదీయువారికి "వ్రజగోపికలయం దిట్లు జరిగిన" దని ప్రత్యుత్తరించినాడు.

ఈభక్తి అవర్ణనీయమైనను 'క్వాపి పాత్రే' ప్రకాశిత మగుటను మనము కాంచగలము. ఇది సత్త్వ రజస్తమములను గుణముల కతీతము. ఇందెట్టి కామనయు ఉండదు. ఇయ్యది విరామవిహీనమగు సూక్ష్మానుభవము. ప్రతిక్షణము వర్ధిత మగుచునే యుండును. దీనిని బడసిన సాధకుడు కేవల మద్దానినే కాంచును, వినును, నుడువును, చింతించును.

ఇంతవఱ కాలోచింపబడిన భక్తి పరిపక్వావస్థ యందే సంభవించును. మనుష్యుడు ప్రప్రథమముననే ఈస్థితిని బడయ జాలడు. ప్రథమమున నాతడు అత్యంత సామాన్యమగు స్థితి నుండి పైకి లేవవలసియుండును; తుద కీస్థితినే బొందవలయును. ఇదియే భక్తుని ఆదర్శము. ఆదర్శము సంపూర్ణముగ మనస్సున చిత్రితమై యుండకపోయిన పథ మెట్టిదో తెలియక చిక్కుపడ వలసియుండును. సిద్ధి కంతరాయము లనేకముగ వాటిల్లును. కనుక, లక్ష్యము నత్యంతవిశదముగ నారదుడు వర్ణించినాడు. ఈ పరిపక్వస్థితిని వర్ణించుచు, ఆయన నిమ్నతరసోపానములను విస్మరింపలేదు. ఆయన అనిర్వచనీయమగు గుణాతీత ముఖ్య భక్తినుండి ఒకింత క్రిందకు దిగి గుణభేదము, అధికారభేద ముల ననుసరించు గౌణభక్తియొక్క త్రైవిధ్యమును నిరూ పించినాడు. గుణముల ననుసరించి సత్వ, రజ స్తమోరూప ములుగను, అధికారిభేదము ననుసరించి ఆర్త, జిజ్ఞాసు, అర్థార్థి రూపములుగను నివ్యాది ప్రకాశితమగును. వీనిలో పూర్వ పూర్వములు శ్రేయతమములు.

అర్థార్థి ఈశ్వరుని భోగసుఖములకొఱకు ప్రార్థించును. జిజ్ఞాసువు జ్ఞానముకొఱకు. ఆర్తుడు దుఃఖితుడై హృదయపూర్వ కముగ, గజేంద్రునివలె ఆహ్వానించును.

సత్వగుణియగు భక్తుడు అత్యంత మేకాంతమగు చోట ధ్యాన మొనరించును నిద్రించుచున్నాడని అందఱును తలంతురు. కాని, అతడు దోమతెరమాటున, రాత్రినంతయు ధ్యానముననే గడపివేయును. ఆరోగ్యము సరిగలేనందున ఇకను పక్క విడువ

లేదని నలువురు ననుకొందురు. ఈవైపున, శరీరముపట్ల ఆదరము ఆకలితీరునంతమటుకు శాకాన్నము లభించినచాలును. ఆహారవసనముల ఆడంబరములేదు. ఇంటిలో వస్తువులను కూడబెట్టుటలేదు. ఇతరులను పొగడి ఆత డెప్పుడును ధనమును సంగ్రహింపడు. పత్రపుష్పములతో ఆతని పూజ ముగియును.

రాజసికభక్తుడు తిలకమును దిద్దును. రుద్రాక్షమాలను ధరించును. ఆ మాల బంగారముతో చుట్టబడియుండును. పూజ చేయునప్పుడు పట్టుబట్ట కట్టుకొనును. నానావిధ నైవేద్యముల నర్పించును. ఎవ్వరైన నింటికివచ్చిన 'ఈవైపున ఇంకను చూడవలసినది ఉన్నది' అని దేవతా గృహమును చూపును.

"తామసిక భక్తుని విశ్వాసము తీక్ష్ణము. 'ఒకసారి ఆయననామమును ఉచ్చరించితిని – ఇంకను పాపమా?' అనును. బందిపోటువేసి ధనమును దోచుకొనునట్లు, ఆత డీశ్వరుని నోత్తిడిపరచును. కొట్టుము, కట్టుము, నరకుము—ఈరీతిగ బందిపోటు జరుగునట్లు" అని శ్రీరామకృష్ణ పరమహంసులు తమ సహజ సరళభాషలో వర్ణించియుండిరి.

గౌణభక్తిని గురించి నారదుడింకేమియును చెప్పలేదు. జీవితమున అన్నిటికంటె కఠోరమగు సత్యముగ వచ్చి నిలచునది మృత్యువు. దీనిని ఎవరును తప్పించుకొనజాలరు. కాని, మనుష్యుడు ఆదిసర్గమునుండి మృత్యుపారమును జేర అమృతత్వమును బడయ అభిలషించుచున్నాడు. అత డమృతస్వరూపు డగుటవలన, యుగయుగాంతరములనుండి, మృత్యువక్షమున నిలబడి దానిని జయింపయత్నించుచున్నాడు. రూప

రసాదులతో గూడిన విశ్వమును తనలోనికి ఆకర్షించుకొన్నట్లు కీర్తని వ్యర్థయత్నము. కాని, అతడెంతగ భోగించినను తృప్తి యనునది లభింపకున్నది. అతని హృదయ మింకను, చాలగ, ఉత్కృష్టమగుదానిని బడయ నాకాంక్షించును. అతడు భూమస్వరూపుడగుటవలన, అతనికి క్షుద్రవిషయములు తృప్తినొసగ జాలకున్నవి. దుఃఖ మనంతముగ సలుపుచున్నను, ఆతడు సుఖాశను పరిత్యజింపజాలడు. ఆనందస్వరూపు డగుటవలన సర్వావస్థల నాతడు కోరునది ఆనందమే.

మనము బొందగోరు వస్తువును ఇష్టమందురు. అమృతస్వరూపమును, ఆనందమయమును నగు భూమావస్తువే మన ఇష్టము— మన యథార్థసత్త. ప్రతి ప్రాణియును ఈవస్తువును బొందుమార్గముననే—తమకు తెలిసియున్నను తెలియకపోయినను—నడచుచున్నారు. మాయ, లేక అజ్ఞానమువలననే మనకు ఇష్టప్రాప్తి యగుచుండుట లేదని విశేషజ్ఞుల అభిప్రాయము. ఈ ఇష్టప్రాప్తికి వారు నిర్దేశించిన మార్గములు భక్తి, కర్మ, జ్ఞాన, యోగములు. వీనియందు ఇది తక్కువది, ఇది గొప్పది అను భేదము లేదు. దేశ కాల పాత్రముల ననుసరించి అధికారి భేదము ననుసరించి ఒక్కొక్కప్పుడు ఒక్కొక్కటి ప్రయోజనీయమగును. గీతోపదేశకుడగు శ్రీకృష్ణునియొక్కయు, దక్షిణేశ్వరవాసి యగు శ్రీరామకృష్ణునియొక్కయు ధర్మవాణియందు సమదృష్టితో గూడిన యోగచతుష్టయ సమ్మేళనము ధ్వనించియున్నది. ఈ సమన్వయవాణి జగత్తుయొక్క ఆధ్యాత్మిక చరిత్రయం దశ్రుతపూర్వము

మతప్రచారకుల మాట విడచినను, మహాపురుషులనబడువారిలో చాలమంది పక్షపాతబుద్ధిని వదలజాలకపోయిరి.

నారదుడు కర్మ, జ్ఞాన, యోగములకంటె భక్తియే శ్రేష్ఠమని నుడువుచున్నాడు. కారణము— సమస్తసాధనల ఫలము భక్తి. ఇతర సాధనలలో అభిమానమునకు తావున్నది. ఈశ్వరు డభిమానమును క్షమింపడు. ఆయనకోరునది దైన్యము. భక్తి సాధకునియందు దీనతను విప్పారజేయును. అందువలన భక్తియే శ్రేష్ఠము. జ్ఞానసాధనవలన భక్తి లభించునని కొందరు, జ్ఞానభక్తులు పరస్పర సాపేక్షము లని మఱికొందరు. కర్మ, యోగ, జ్ఞానముల సాయము నపేక్షింపకయే భక్తి ఫలప్రద మని బ్రహ్మకుమారుల అభిప్రాయము. రాజప్రాసాదమును గాంచిన రాజదర్శన మగుచుండుటలేదు. ఖాద్యవస్తువుల గాంచిన క్షున్నివృత్తి కాజాలదు. అట్లే భక్తిరహితములగు ఇతర సాధనలును. అందువలన ముముక్షువులకు భక్తియే గ్రహణీయము.

అయిన, ఇతర సాహాయ్యము నపేక్షింపకయే సాధన సంభవమగునా ? 'విచార' మొనర్పకుండ భక్తి పథమును మనము గ్రహించుచున్నామా ? ఇష్టచింత 'మనస్సంయమము' లేకున్న ఒనర్పగలమా? భగవద్గుణానువర్ణన, శ్రవణములు 'కర్మ' కాదా ? అను ప్రశ్నలకు జవాబీయవలసివచ్చిన, ఇవి జ్ఞాన, యోగ, కర్మాంతర్గతము లనదగును. కాని, వీటినిగూడ భక్తి యోగాంగముల గ్రహించి 'భక్తి'గ నారదుడు నిర్వచించి యున్నాడని గమనింపనగును. కనుకనే, ఇతర యోగముల సాహాయ్యమవసరము లేదనెను.

అదియునుగాక, మనుష్యులను బరీక్షించి చూచిన జ్ఞాన యోగముల కధికారులగువారు 'నూటికి కోటికి' ఒక్కరగు దురో అగుపింపరో చెప్పజాలము. కర్మ మనుష్యుని సహజ ప్రవృత్తి. ఏదో ఒక కార్యము నాచరింపనిదే అత డుండజాలడు. ముసలితాతను ఏమిచేయుచున్నావని ప్రశ్నింపుడు. "ఏమియును తోచక దడి కట్టుచున్నా" ననియో లేక "పాదుకు మడి కట్టు చున్నా"ననియో వచించును. అందువలన చాలమంది దీని కధి కారులు. తరువాత, ప్రేమయనునదిగూడ మనుష్యుని సహజ ప్రవృత్తి. దేనినో ఒకదానిని ప్రేమింపకుండ అతడుండజాలడు. ఈ ప్రవృత్తిని భగవదభిముఖీన మొనర్చుటయే భక్తి.

కనుకనే, నారదుడు ఇతర ఉపాయములకంటె భక్తియే ఇష్టలాభమునకు సహజోపాయ మనుచున్నాడు. దీనిని నిరూపింప ఇతరప్రమాణముల అవసరములేదు. భక్తియే స్వయముగ దీనికి ప్రమాణము. భక్తిసాధనవలన సాధకుడు శాంతిని బడయును. పరమానందమును బొందును. అందువలన భక్తిపథము సహ జము, భక్తియే శ్రేష్ఠము.

కాని, జగత్తునందలి సాధకుల నందఱిని ఈ భక్తిపథము ననే ప్రవేశపెట్ట మనము కోరిన, వ్యర్థకాముల మగుదుము. అందఱికిని ఒకే కొలతగల చొక్కా సరిపడదు. జ్ఞానము, లేక కర్మను ఉపాయముగ గైకొను అధికారముతో జన్మించినవారికి భక్తి ఉపకారము నొనర్పజాలదు. అగుచో, నారదుని అభి ప్రాయ మందఱును భక్తినే అవలంబింపవలెననియా?

కాదు. నారదుడీవిషయమున జౌదార్యమునే చూపినాడు. తనగ్రంథము కేవలము భక్తిసాధకులకేయని నుడువుచున్నాడు.

భక్తులలో ఐకాంతికభక్తులే శ్రేష్ఠులు. వారు పరస్పరము ఈశ్వరుని గురించి సంభాషింతురు. ఆనందమున కంఠరోధమగును, ఆనందబాష్పములు పడును, శరీరము పులకితమగును, వారివంశము పవిత్రమగును. పృథివి పావనమగును. వారివలన తీర్థములు తీర్థములగును. కర్మము సుకర్మమగును. శాస్త్రములు సత్ శాస్త్రములగును. వారు సర్వదా తన్మయులై యుందురు. వారి పితృదేవతలు ఆనందింతురు. దేవతలు నృత్యమొనర్తురు. పృథివి సనాథమగును. వారియందు జాతి, విద్యా, రూప, కుల, ధన భేదములు లేవు. కర్మగతముకాని, లేక అన్యవిధమగునట్టిగాని భేదముకూడ ఉండదు. ఏలయన వారు భగవంతునికి చెందినవారగుచున్నారు. భక్తులకును భగవంతునకును భేదము లేదు. ఇక, గౌణభక్తుల ప్రసంగ మేమియును కానరాదు

భక్తిలాభమునకు ముఖ్యోపాయము మహాత్ముల కృపలేక, భగవంతుని కృపా లేశము. మహాత్ముల సంగము దుర్లభము, అగమ్యము. కాని, అమోఘము. మహాత్ముల కృప కేవలమున్న చాలును, భక్తి లభించియే తీరును. ఏలయన, భక్తునకు భగవంతునకు భేదము లేదు.

భక్తుని హృదయము భగవంతుని కచ్చేరీసావిడి. బాబుగారు తమ ప్రాసాదమునందంతటను తిరుగుచున్నను, ముఖ్యముగ ఆయనదర్శనము కచ్చేరీ సావిడియందే లభించును. కనుక, భక్తు

నకు భగవంతునకు భేదము లేదని శ్రీరామకృష్ణపరమహంస నుడివేడువాడు. ఒకతడవ ఆయన భాగవతపురాణమును వినుచున్నప్పుడు ఒక 'అనుభూతి' కలిగెను. అది: శ్రీకృష్ణుడు ప్రత్యక్షముగ నిలువబడియుండెను. ఆయననుండి కాంతికిరణ మొకటి వెలువడి భాగవతమును స్పృశించి, పిదప పరమహంసనుగూడ స్పృశించెను. అప్పటినుండి ఆయన ఉపర్యుక్తమగు ఉపదేశమును ఒనర్చుచుండెడివాడు.

నిరంతరము, అవిరామముగ భగవద్భజన నొనర్ప నాతడని ఆదేశము. సుఖదుఃఖములు, లాభాలాభములు మున్నగు వానిని పరిలక్షింపక, నిముషమాత్ర కాలమైన వ్యర్థ మొనర్పక సర్వవిధముల నిశ్చింత చిత్తముతో ఈశ్వరభజన నొనర్పవలెను. ఇతరులకడ భగవద్గుణశ్రవణ మొనర్చినను, కీర్తన మొనర్చినను భక్తి సాధితమగును. భగవంతుని నామగుణగాన మొనర్ప, ఆయన శీఘ్రముగ ఆవిర్భవించును. భక్తుల నాతడు తన ఉనికిని అనుభవించున ట్లొనర్చును. దాస్యభావమునో, లేక మధుర భావమునో అవలంబించి, ఆయనయందు ఐకాంతిక భక్తిని నిల్పనగును. భక్తియే సాధ్యము, దానినే సాధింపుము.

భక్తిశాస్త్రముల మనన మొనర్పుము. భక్తిని వృద్ధి నొనర్చు కార్యముల నొనర్పుము. వాగ్వాదముల నొనర్పకుము. దాన వ్యర్థ విషయము లగుదెంచుట కవకాశమున్నది. వాగ్వాదమునకు మితి లేదు. అహింసాదులను పాలింపుము.

అభిమానము, దంభము మున్నగువానిని పరిత్యజింపుము. ధన, శత్రు, నాస్తిక, స్త్రీసంగముల వినకుము. ఇతరులు అప

కాని మొనర్తు రనిగాని, లేక ఇతరుల కపకార మొనర్పవలెనని గాని చింతింపకుము. ఏలయన, నీసర్వస్వము—లౌకిక శాస్త్రీయ కర్మలు ఈశ్వరుని కర్పింపబడినవి. విషయములను పరిత్యజింపుము. దుస్సంగమును సర్వదా పరిత్యజింపుము. దీనినుండియే కామ, క్రోధ, మోహ, స్మృతిభ్రంశ, బుద్ధినాశ, సర్వనాశములు సంభవించును. దుస్సంగమున, అలలుగనున్న దుర్గుణములు సముద్రముగ మారగలవు.

భక్తుని కర్మములన్నియు భగవంతునికే నివేదింపబడినవి. కనుక కామ, క్రోధ, అభిమానముల బూనవలసిన, ఆయన పట్లనే వహింపుము. అనగా, ఈవృత్తుల నన్నిటిని ఆయన వైపునకే మళ్లింపుము. ఆయనదర్శనమును గోరుము. దర్శన ప్రతిరోధకములపై క్రోధమును బూనుము. సాక్షాత్కరింప లేమని అభిమానమును దాల్చుము.

సాధనాసమయమున భగవంతునితో నొకసంబంధమును స్థాపించుకొనినయెడల భక్తి దృఢమగును. సాధనకూడ సహజమును మధురమును అగును. భగవంతునిపట్ల భావస్థాపనమునే నారదుడు ఆసక్తి యనుచున్నాడు. ఈ ఆసక్తి ఒక్కటియే యైనను, గుణమాహాత్మ్యాసక్తి, రూపాసక్తి, పూజాసక్తి, స్మరణాసక్తి, దాస్యాసక్తి, సఖ్యాసక్తి, కాంతాసక్తి, వాత్సల్యాసక్తి, ఆత్మనివేదనాసక్తి, తన్మయాసక్తి, పరమవిరహాసక్తి, అను పదకొండు రూపములను ధరించుచున్నది.

నారదుడు చెప్పిన భక్తిలాభోపాయములు ఆరు. అవి: మహాత్ముల, లేక భగవంతుని కృప, ఏకాంతికభజన, భక్తి

శాస్త్రానుశీలన, కుసంగపరిత్యాగ శీలనిర్మాణములు, భగవంతుని పట్ల ప్రవృత్తి వ్యావృత్తీకరణము, భావాశ్రయణము అనునవి.

అనురాగమునకు ఉదాహరణ వ్రజగోపికలు. వారియను రాగమున మాహాత్మ్యజ్ఞానము లేదనుట అపవాదము! అది లేకున్న జారత్వమే యగును. ప్రేమాస్పదుని సుఖమే తన సుఖమను భావము జార ప్రేమయందు లేదు.

సాధనపథమున ప్రథానాంతరాయము మాయ, లేక అజ్ఞానము. ఈమాయ నెవరు తరింపగలరు? సంగత్యాగి, సాధుసేవి, నిర్మముడు అగువాడును, నిర్జనవాసియు, లోకబంధ రహితుడును, త్రిగుణాతీతుడును, యోగక్షేమరహితుడును, కర్మత్యాగియును, కర్మఫలత్యాగియును, ద్వంద్వహీనుడును, విధినిషేధముల కతీతుడును, నిరవచ్ఛిన్న అనురాగియును నగు వాడొక్కడే మాయను తరింపగలడు. తరించుటయే కాదు, ఇతరులనుగూడ తరింపజేయగలడు.

విధి నిషేధములను, అనగా వానిని విధించు శాస్త్రములను త్యజింప నుపదేశించుటవలన నారదుడు శాస్త్రవిరోధి యనుకొనరాదు. భక్తి దృఢమగువఱకు ఆయన వానిని మన్నింపమనియే నుడివియున్నాడు. లేకున్న పతితుడ వగుదువు. సర్వస్వము భగవంతునకు నివేదింపజాలనంతవఱకును లౌకికకర్మలను విడువగూడదు. ఈశ్వరునియందు దృఢబుద్ధి కలిగినచో లౌకిక కర్మ లుండవు. శరీరపాత మగునంతవరకు భోజనాది కర్మలు మిగిలియుండును.

విరుద్ధవాదుల నుపేక్షించి, కుమార, వ్యాస, శుక, శాండిల్య, గర్గ, విష్ణు, కౌండిల్య, శేష, ఉద్ధవ, ఆరుణి, బలి, హనుమంత, విభీషణాది భక్తియోగాచార్యులతో నేకీభవించి, నారదుడు సమకూర్చిన శిక్షోపదేశమును విశ్వసించినచో శ్రద్ధాళులగువారు ఇష్టవస్తువును బొందెదరు. సందేహము లేదు.

వర్తమానకాలమున జగత్తునందు ఉన్నమతముల నన్నిటిని, ముఖ్యముగ వాని ఆనుష్ఠానికభాగమును పరిశీలించి చూచినచో నారదు డుపదేశించిన అమృతోపమ మగు ఈ భక్తియే విభిన్నరూపముల అభివ్యక్తమగుచు, ఆయా సాధకులకు విమలమగు ప్రశాంతిని ప్రసాదించుచున్న దనుకొనగలము.

న ధర్మనిష్ఠోఽస్మి న చాత్మవేదీ, న భక్తిమాం స్త్వచ్చరణారవిందే,
అకించనో ఽనన్యగతి శ్శరణ్యం, త్వత్పాదమూలం శరణం ప్రపద్యే.

(శ్రీ యామునాచార్యులు)

భక్తితత్త్వము

ద్వితీయదశము

భక్తిభావరసవిచారము

అఖిలరసామృతమూర్తిః ప్రసృమరరుచిరుద్ధతారకాపాలిః
కలితశ్యామాలలితో రాధాప్రేయాన్ విధుర్జయతి.

(భక్తిరసామృతసింధువు.)

సేవార్థమున పఠితమైన 'భజ్' ధాతువు 'క్తి' ప్రత్యయముతో గూడగా 'భక్తి' శబ్దము నిష్పన్నమగుచున్నది. ఈ శబ్దము ప్రాయికముగ ఈశ్వర ప్రేమాకారమును దాల్చిన మానసికవృత్తిని నిర్దేశింప శాస్త్రములు వ్యవహరించుచున్నవి. చిన్నలు పెద్దలపట్లచూపు గౌరవమయ భావపర్యముగ కూడ ఈ పదము లోకమున ప్రయోగింపబడుచున్నది. శాస్త్రీయమగు భక్తినే గౌడీయ గోస్వాములు సర్వోత్కృష్టమగు పంచమ పురుషార్థముగ గ్రహించి, ప్రపంచించియుండిరి. సాధ్యమైనంతవరకు వారి భాషలోనే వారి ఆశయమును దెల్పెదము.

ఈభక్తి సాధనభక్తి, ప్రేమభక్తి యని ద్వివిధము. వైధీ, రాగానుభక్తులు సాధనభక్త్యంతర్గతములు. అపరా-పరా, గౌణీ-ముఖ్యములను నామాంతరములుగూడ వీనికున్నవి.

"శ్రవణం కీర్తనం విష్ణోః స్మరణం పాదసేవనమ్,
అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మనివేదనమ్"

అని భాగవతకారుడు నిర్వచించిన సాధనభక్తియే—నవధా భక్తియే అభ్యాసఫలముగ 'రాగానుగ' యగును. ఇట బాహ్య క్రియాకలాపము నపేక్షింపకయే భగవల్లీలారసాస్వాదనము భక్తునకు లభించును, ఈ సాధనభక్తియొక్క మహత్ఫలమే ప్రేమభక్తి. మొదటిది ఉపాయము; రెండవది ఉపేయము.

ఈ భక్తిని శ్రీరూపగోస్వామిపాదు లిట్లు నిర్వచించి యున్నారు:

"అన్యాభిలాషితాశూన్యం జ్ఞానకర్మాద్యనావృతమ్,
ఆనుకూల్యేన కృష్ణాను శీలనం భక్తిరుత్తమా." (భ. ర. సిం)

భుక్తి, ముక్తి, యోగసిద్ధి, ఐశ్వర్యవాంఛ మొదలుగాగల ఇతరవాంఛల నభిలషింపక, సాధనభక్త్యంగములగు జ్ఞాన కర్మాదుల సాయము నపేక్షింపక, త్రికరణములను శ్రీకృష్ణపర మొనర్చుటయే ఉత్తమభక్తి (ప్రేమభక్తి).

ఈ ప్రేమభక్తి లభించు క్రమ మియ్యది :

"ఆదౌ శ్రద్ధా తతః సాధు సంగో థ భజనక్రియా,
తతో నర్థనివృత్తిః స్యా త్తతో నిష్ఠా రుచి స్తతః,
అథాస క్తి స్తతోభావ స్తతః ప్రేమోదయశ్చ సః
సాధకానామయం ప్రేమ్ణః ప్రాదుర్భావే భవేత్క్రమః" (భ. ర. సిం.)

ప్రథమమున 'శ్రద్ధ' అవసరము. ఈ శ్రద్ధ సాధుసంగ మునకు గారణమగును. సాధుపురుషుల ఆచార వ్యవహారముల

గాంచ, వారి ననుసరింప బుద్ధి పొడమును. ఫలితముగ భాగవద్భజనాభ్యాస మలవడును. భజనవలన అనర్థములు తొలగిపోవ నిష్ఠ, రుచి, ఆసక్తులు క్రమముగలభించును. ఆసక్తియే భావముగను, తదాశ్రయములగు రసములుగను పరిణతి నందును. సర్వరసముల సమాహారమే ప్రేమయనబడు మహాభావము.(1)

భక్తిశాస్త్రమున దృఢప్రత్యయ ముండుటయే 'శ్రద్ధ'. ఇయ్యది శాస్త్రోక్త విషయాచరణ రూపమున ప్రకాశము నందును. జిజ్ఞాస ఉదయించును. ఈ శ్రద్ధయే గురుచరణముల నాశ్రయింపజేయ, తద్ద్వారమున సాధుసంగమము లభించును.

సాధుసంగమఫలముగ భజనాసక్తి గలుగును. ఈ భజన అనిష్ఠితము, నిష్ఠితము అని ద్వివిధము. అనిష్ఠితమగు ఆసక్తి 'ఉత్సాహమయి', 'ఘనతరల', 'వ్యూఢవికల్ప', 'విషయసంగర' 'నియమాక్షమ', 'తరంగరంగిణి' అని షడ్విధము.

శాస్త్రాధ్యయనమును ఆరంభించిన బాలుడు ప్రాథమిక దశలో లోకశ్లాఘ్యమాన మగు పాండిత్యమును బొంద నుత్సాహమును జూపును. ఇట్టి భావమే "నేను నలుగురిచేతను భక్తుడ

---

1 "కృష్ణస్య సుఖే పీడాశంకయా నిమిషస్యాపి అసహిష్ణుతాదికం యత్ర, స రూఢో మహాభావః. కోటిబ్రహ్మాండగతం సమస్తసుఖం యస్య సుఖస్య లేశోఽపి న భవతి, సమస్తవృశ్చిక సర్పాది దంశకృత దుఃఖమపి యస్య దుఃఖస్య లేశో న భవతి. ఏవంభూతే కృష్ణసంయోగ వియోగయోః సుఖదుఃఖే యతో భవతః సః అధిరూఢః మహాభావః. అధిరూఢస్యైవ 'మోదన' 'మాదన' ఇతి ద్వే రూపే భవతః"

శ్రీ విశ్వనాథ చక్రవర్తి.

సనిపి అనిపించుకొనవలెను" అనురీతిగ భక్తునకుగూడ కలుగును. దీనిచే ఉత్సాహమయమగు అనిష్ఠిత భజనాసక్తి యుండును. ఆరంభించినశ్రవణాది భక్త్యంగములను ఒక్కొక్కప్పుడు నిర్వహించుట, మఱియొకప్పుడు రసానుభూతి కొఱతవలన నిర్వహింపకుండుట అనుస్థితి యే ఘనతరల. సోమరితనము వచ్చి పట్టుదలను తగ్గించుట యేముఖ్యకారణమగును. "భార్యాపుత్రాదులనుగూడ భక్తుల నొనర్చి గృహముననే యుండి భగవత్సేవ నొనర్తునా? లేక, బృందావనాది పుణ్యప్రదేశముల కరిగి ఏకాంతసాధన నొనర్తునా? దారపుత్రాదులను త్యజింపవలసిన ఇప్పుడే త్యజింతునా? లేక, భుక్తభోగినై వార్ధక్యమున వీడుదునా? "అతృప్తస్తా ననుధ్యాయన్ మృత్యో౽ంధం విశతే తమః—తావద్రాగోదయస్తేన స్తావత్ కారాగృహం గృహమ్" (ఇంద్రియములు చరితార్థత నందనంతవఱకు నియమిత భోగముల ననుభవింపుము; వానిని తృప్తిపరపక మనసా ధ్యానించిన నరకమునకు బోవుదువు. కామక్రోధములున్న, గృహమే కారాగృహము) అని గార్హస్థ్య సన్న్యాసధర్మముల విధియున్నది. వీనిలో నెయ్యది ఆశ్రయణీయము? కీర్తన, కథాశ్రవణము మున్నగు అంగములలో నెద్దానిని గ్రహింతును? అంబరీషాదులవలె అనేకాంగమగు భక్తిని గ్రహింతునా? అను వివిధవికల్పనలచే పీడింపబడు స్థితియే వ్యూఢవికల్పము. "విషయావిష్టచిత్తానాం విష్ణ్వావేశః సుదూరతః, వారుణీ దిగ్గతం వస్తు వ్రజన్నైంద్రీం కిమాప్నుయాత్" అను వాక్యమువలన ప్రబోధింపబడి, విషయభోగముల పరిత్యజింపజేయు యత్నమే విషయసంగరము. ఇట్టి భక్తుడొక్కొక్కప్పుడు విషయేచ్ఛను త్యజించును, మరొకప్పుడు

విషయేచ్ఛవలన జయింపబడుచుండును. "ఇంత జపమును జేయు దును. ఇన్ని తడవలు ప్రణామ మొనర్తును, భగవ త్సంబంధము లగు వాక్యములను విందు, నుడువను" మొదలగు నియమము లను స్వేచ్ఛాపూర్వకముగ విధించుకొనియు, వానిని సంపూర్ణ ముగ ఆచరింపజాలకుండుట నియమాక్షమ. భజన ప్రభావఫలిత ముగ జనానురాగము, సంపదలు, సిద్ధులు అను తరంగములు లేచి, భజనక్రియ నాఘాతపరచు స్థితియే తరంగరంగిణి. భక్తుని జూచి జనులు సామాన్యముగ గౌరవమును, అనురాగమును జూపుదురు. 'సర్వ భూతాంతరాత్మ'డగు హరి నర్చించుట వలన స్థావర జంగమాత్మకమగు జగత్తు తృప్తినందును. అప్పుడు విషయసుఖములు, అణిమాది అష్టసిద్ధులు వచ్చి భక్తుని ఆశ్ర యించును. లేక, భక్తుని దార్ఢ్యమును బరిశీలింప మహా మాయయే ఈ ప్రలోభనముల జూపవచ్చును. (2)

ఈభజన క్రియాఫలితముగ అనర్థము లన్నియును తొలగిపోవును. అనర్థములు దుష్కృతోత్థములు, సుకృతోత్థ ములు, అపరాధోత్థములు, భక్త్యుత్థములు అని నాల్గువిధములు.

అందు, అవిద్యాస్మితరాగద్వేషాభినివేశము లను పంచ క్లేశములు (3) దుష్కృతోత్థములు వీని నన్నిటిని అవిద్యాంతర్గత ములుగనే గ్రహింపవచ్చును. ప్రారబ్ధము (ఫలోన్ముఖము), అఫలోన్ముఖము, రూఢము (బీజోన్ముఖము). బీజము అనునవి

---

2. ఈ విభాగము 'మాధుర్యకాదంబినీ' కారుడగు శ్రీ విశ్వనాథ చక్రవర్తి ననుసరించి.

3. చూ: యోగదర్శనము (పతంజలి-అ ౨. సూ 3, ౪, ౬, ౭, ౮, ౯.)

కూడ ఈ క్లేశాంతర్గతములే. వీనినే భక్తిరసామృతసింధుకారుడు ఫలోన్ముఖము, అప్రారబ్ధఫలము, కూటము, బీజము అని వ్యవహరించి యున్నాడు. సుకృతోత్థము లన, వివిధములగు భోగాభినివేశములు. కొందరు వీనినిగూడ క్లేశాంతః పాతములు గనే పరిగ్రహించుచున్నారు.

సేవాపరాధ నామాపరాధ జనితములగు అనర్థములు అపరాధోత్థములు.

దేవాలయమునకు యానారోహియై వెడలుట, పాదుకాధారియై భగవద్దర్శన మొనర్చుట, ఉత్సవదినముల (విశేష పూజ నొనర్చి) భగవత్సేవ నొనర్ప కుండుట, ఈశ్వరసాన్నిధ్యమున ప్రణామ మొనర్పకుండుట, అశుచియై భగవద్వందన మొనర్చుట, ఏకహస్త ప్రణామ మొనర్చుట, పృష్ఠభాగ ప్రదర్శనపూర్వకముగ ప్రదక్షిణము నొనర్చుట, దేవునిముందు పాదములను జాపుట, వంగి నమస్కరించుట, తదగ్రమున శయన, భక్షణ, మిథ్యాభాషణ, ఉచ్చ భాషణ, నిష్ఠురభాషణ, పరస్పర సంభాషణ, రోదన, నిగ్రహానుగ్రహములను సల్పుట, పరనిందా పరస్తుతులను, అశ్లీలవాక్యములను ఉచ్చరించుట, కంబళమును ధరించుట, అపాన వాయువుసత్యజించుట, శక్తియున్నను గౌణోపచారములను అర్పించుట(4), అనివేదితాన్న భక్షణము, ఆయా

4. తంత్రోక్తమగు పూజ సామాన్యముగ పంచోపచారపూజ, దశోపచారపూజ, షోడశోపచారపూజ అని త్రివిధము. షోడశోపచారపూజ ప్రత్యహ మొనర్చుట అసంభవము కాన, దశోపచారపూజ నిత్యపూజగ శాస్త్ర నిర్దిష్టము. ఇట్లు, పంచోపచారముల నొనర్చిన గౌణపూజ యగు

బుతుప్రాప్తములగు ఫలపుష్పముల సంగ్రహించి యర్పింపకుం డుట, అగ్రభుక్తములును, వ్యవహృతములును నగు అన్న-వ్యంజన-వస్త్ర-పుష్పాదుల నర్పించుట, పృష్ఠభాగమును ఈశ్వర విగ్రహమునకు ప్రదర్శన మొనర్చుచు కూర్చుండుట, దేవతా సాన్నిధ్యమున ఇతరుల కభివాదన మొనర్చుట, గురువు ప్రశ్నించినను తత్సాన్నిధ్యమున బదులు పలుకకుండుట, తత్సాన్నిధ్యమున తన్ను ప్రశంసించుకొనుట, దైవనింద నొనర్చుట అనునవి భక్తసమాజమున ద్వాత్రింశత్ (32) సేవాపరాధములుగ పరిగణింపబడుచున్నవి.(5)

ఇవిగాక, రాజాన్నభక్షణము, అంధకారగృహమున నున్న దేవవిగ్రహమును స్పృశించుట, అవిధి పూర్వకముగ విగ్రహసమీపమున కరుగుట, వాద్యరహితముగ మందిరద్వారముల తెఱచుట, శునకాదిదూషిత భక్ష్యములను పూజార్థము సంగ్రహించుట, అర్చనాకాలమున మౌనభంగ మొనర్చుట, పూజాసమయమున మూత్రపురీషత్యాగార్థము చనుట, గంధమాల్యములను ముందుగ నొసగకయే ధూపము నర్పించుట, నిషిద్ధపుష్పములతో పూజించుట, దంతధావన మొనర్చుకొనకయే శ్రీవిగ్రహమును తాకుట—తత్సంబంధములగు కార్యముల నొనర్చుట, స్త్రీసంగము నొనర్చియు, రజస్వలా మృతదేహ దీపముల ముట్టుకొనియు, రక్త, నీల, అధౌత, అన్యత్యక్త, మలిన

వని భావము. ఉత్సవదినముల విశేషపూజ - అనగా షోడశోపచారపూజ నొనర్పవలెనని విధి.

5. భక్తిరసామృత సింధుబిందు.

వస్త్రముల ధరించియు, మృతదేహమును చూచియు, అపానవాయువును త్యాగమొనర్చియు, క్రుద్ధతను దాల్చియు, శ్మశానమున తిరుగాడియు, అజీర్ణస్థితితోడను, కుసుంబ, శాక, హింగుభక్షణ మొనర్చియు, తైలమర్దన మొనర్చికొనియు శ్రీవిగ్రహమును స్పర్శించుట, తత్సంబంధములగు కార్యముల నాచరించుట కూడ సేవాపరాధములే యని గ్రహింపనగును.(6)

మఱియు, భగవచ్ఛాస్త్ర అనాదరము, ఇతర శాస్త్రప్రవర్తన, దేవతా సమ్ముఖమున తాంబూలమును సేవించుట, నిషిద్ధపత్రపూజ, ఆసురసమయపూజ, కాష్ఠాసనమున, లేక భూమిమీద కూర్చుండి పూజించుట, దేవతను స్నానమొనరింపజేయు సమయమున వామహస్తముతో తాకుట, శుష్కములును, యాచితములును నగు పుష్పములతో పూజించుట, పూజాకాలమున నిష్ఠీవనమును త్యజించుట, గర్వముతో తానొనర్చిన పూజనుగురించి చెప్పకొనుట, వక్రముగ తిలకమును ధరించుట, పాదప్రక్షాళనరహితముగ దేవమందిరమున కరుగుట, ఇతరపక్వములగు వస్తువుల నర్పించుట, అభక్తుల సమ్ముఖమున పూజ నొనర్చుట, గణేశాది పంచదేవతా పూజను ఒనర్చకయే అర్చించుట, కాపాలికదర్శన మొనర్చియు ఘర్మాక్తశరీరముతోడను పూజనొనర్చుట, నఖస్పృష్టజలముతో దేవతను స్నానమొనరింపజేయుట, భగవన్నామగ్రహణ పూర్వకముగ శపథమొనర్చుట అనునవిగూడ సాంప్రదాయికముగ సేవాపరాధములని చెప్పబడుచున్నవి.

---

6. చూ: వరాహపురాణము

సాధునింద, శివవిష్ణువుల నామరూపముల భేదబుద్ధి, గుర్వవజ్ఞ, శ్రుతి, స్మృతి, నింద, నామమాహాత్మ్యమున అర్థవాద బుద్ధి నామార్థ కువ్యాఖ్య, నామబలమున పాపప్రవృత్తి, ఇతర శుభకర్మలతో నామమును సమమొనర్చుట, శ్రద్ధాహీనునకు నామోపదేశ మొనర్చుట, మహిమను వినియు నామము నెడల అప్రీతిని వహించుటఅనునవి దశవిధనామాపరాధములు. ఈవిష యమును శ్రీ జీవగోస్వామి భక్తిరసామృతసింధు టీకయందు ప్రసంగించియున్నాడు. (7) శరణాగతి గద్యమందు శ్రీ రామాను జుడు 'భగవదపచార భాగవతాపచారాసహ్యాపచారరూప నానా విధానంతాపచారాన్ . . .క్షమస్వ' అనునప్పు డీ యపరాధ ములనే సూచించియుండనోపును.

ఈ యపరాధశాఖల కుపశాఖ లనదగు ధనసంగ్రహము, ప్రతిష్ఠాలాభము, ఇతరసాధకుల చిత్తమును వీనిమూలమున ఆక ర్షించుట అనునవి భక్త్యుత్థములగు అపరాధములు.

ఈ యపరాధము లన్నియును భజనవలననే నివృత్తము లగును. ఈ నివృత్తి ఏకదేశవర్తిని, బహుదేశవర్తిని, ప్రాయికి, పూర్ణము, ఆత్యంతికము అని పంచవిధము. విస్తృతిభయమున వాని నిట వివరించుట లేదు.

అనర్థ నివృత్తి యైనతోడనే భజన 'నిష్ఠిత' మగును. అప్పుడు లయవిక్షేపాప్రతిపత్తి కషాయరసాస్వాదన లను అంత రాయములు లైదును తొలగిపోవును. ఇవి యుండుటవల్లనే భక్తి అపరిపక్వదశయం దుండి, అనిష్ఠిత మనబడును.

---

7. చూః పద్మపురాణము.

కీర్తన శ్రవణస్మరణసమయములలో నిద్రవచ్చుటయే లయము. కీర్తనకంటె శ్రవణమునను, శ్రవణముకంటె స్మరణసమయమునను నిద్రఅత్యంతసహజముగవచ్చును. కీర్తననలుగురితో కలిసి చేయుచుండుటవలన నిట నిద్రవచ్చుట కెక్కుడు అవకాశము లేదు. శ్రవణసమయమున తానొక్కడే ఇతరుల ప్రసంగ వ్యాఖ్యానములను వినుచున్నందువలన మనస్సు ఆ ఆలంబనమును సరిగా గ్రహింపలేకున్న అత్యంతసహజముగ నిద్రకులోబడును. కనుక,కీర్తనశ్రవణ స్మరణములలో ఉత్తరోత్తరము అధికముగ నిద్రామాంద్యమునకు తావున్నదని గ్రహింపనగును.

శ్రవణ కీర్తన స్మరణ సమయముల వ్యావహారిక వార్తా సంపర్కము—వాచికముగగాని, మానసికముగగాని—ఉన్న, విక్షేప మనబడును. లయవిక్షేపములు లేకున్నను కీర్తనాదుల నొనర్చు సామర్థ్య మభావమైన, అప్రతిపత్తి యనబడును. ఈ సాధనాసమయమున క్రోధలోభగర్వాదుల సంస్కారము లేచిన, కాషాయమనబడును. విషయరసము భజన నాటంకపరచు స్థితియే రసాస్వాదము.

ఈఅభద్రము లన్నియును భగవద్భజనవలననే విఘాతము లగునని నుడువుట పునరుక్తి. (8) ఈ స్థితియందు భక్తి ఆత్మసంప్రసాదిని యనబడును.

---

8. శృణ్వతాం స్వకథాః కృష్ణః పుణ్యశ్రవణ కీర్తనః హృద్యంతఃస్థో హ్యభద్రాణి విధునోతి సుహృత్ సతామ్. నష్టప్రాయేష్వభద్రేషు నిత్యం భాగవతసేవయా, భగవత్యుత్తమశ్లోకే భక్తిర్భవతి నైష్ఠికీ.

...శ్రీమద్భాగవతమ్, ౧-౨.౧౭,౧౮.

ఈ నిష్ఠ భక్తివర్తిని, అనుకూలవర్తిని యని ద్వివిధము. భక్తివర్తిని మరల స్థూలముగ కాయికము, వాచికము, మానసికము అని త్రివిధము. అమానిత్వ, మానదత్వ, దయాదిగుణ శోభిత మగు నిష్ఠ అనుకూలవస్తువర్తిని యనబడును.

శ్రవణాదులయందు యత్నప్రాబల్య మున్న నిష్ఠితభక్తి యనియు, యత్నశైథిల్య మున్న అనిష్ఠిత భక్తి యనియు గ్రహింపనగును.

పూర్వోక్త మగు భజన క్రియాభ్యాసమువలన నుద్దీపితమై భక్తహృదయమున 'రుచి'జన్మించును. రుచియన శ్రవణకీర్తనాదుల కంటె అన్యతరములగు విషయములయెడ అరుచి. కనుక భజనసంబంధమగు ప్రీతియే రుచియని గ్రహణీయము.

ఈరుచి వస్తువైశిష్ట్యాపేక్షిణి, అనపేక్షిణి యని ద్వివిధము. భగవన్నామరూపగుణలీలాదుల వైశిష్ట్యమును, కీర్తన మాధుర్యమును, దేశకాలపాత్రద్రవ్యములను, ఆలంకారిక ధ్వన్యాదియుక్త మగు వాఙ్మాధుర్యమును, స్వరుచిఅనుసారము అభిలషించుటయే వస్తువైశిష్ట్యాపేక్షిణి. క్షుధామాంద్యయుక్తుడు ఏమేమి వ్యంజనము లున్నవని ప్రశ్నించునట్లు. ఈ విషయముల నపేక్షింపక నామరూపాదిశ్రవణమాత్రముననే ఆవిర్భవించునది అనపేక్షిణీ రుచి.

భజనవిషయమగు ఈ రుచి భజనీయుడగు భగవంతుని విషయముగ నొనర్చుకొనిన, ఆసక్తి యనబడును. ఈఆసక్తియే అంతఃకరణ దర్పణమును పరిశుభ్ర మొనర్చి భగవంతు డందు ప్రతిబింబించుటకు వీలొనర్చును.

తన భక్తిసూత్రములయందు నారదుడు పారాశర్య, గార్గ్య, శాండిల్యుల అభిప్రాయమును పేర్కొని యున్నాడు. పూజాదుల అనురాగము భక్తి యని పారాశర్యుడు. (9) కథా శ్రవణమున అనురాగము భక్తి యనిగార్గి. (10) అవిరోధమగు ఆత్మరతియని శాండిల్యుడు. (11) మఱియు నందే నారదుడు, ఈభక్తి గుణమహాత్మ్యాసక్తి, రూపాసక్తి, పూజాసక్తి, స్మరణాసక్తి, ఆత్మనివేదనాసక్తి, తన్మయతాసక్తులరూపమున ప్రకాశించు ననినాడు. నారదుడు మొత్తముమీాది పదకొండురూపములుగ భక్తి ప్రకాశించుననినాడు. అందులో నివి ఆరువిధములు. (12)

స్థూలముగ ఇంతవరకు వైదీభక్తియొక్క రాజ్యమని గీటు గీయవచ్చును. పారాశర్య, శాండిల్య, గార్గ్యులనిర్వాచనమును, ఈ షడ్విధప్రకాశములును గూడ ఏతదంతర్గతములే యగునని ఊహా చేయగలము.

'రుచి' యందు మనస్సును ఇతరవిషయములనుండిమరలిచ్చి భగవత్పాదపద్మములకు గట్టవలసి యుండును. 'ఆసక్తి' యందు ఈశ్వరధ్యానమున విచ్ఛేదముండదు. 'రుచి' యందు చాలసేపు ఉండినను విచ్ఛేదమగును.

---

9. పూజాదిష్వనురాగ ఇతి పారాశర్యః.

10. కథాదిష్వితి గార్గ్యః.

11. ఆత్మరత్యవిరోధేనేతి శాండిల్యః.

12. చూ: నా. భ. సూ.

ఈ ఆస క్తియే పరమపరిణామము నంది (దృఢమై) క్షతి లేక భావ మనబడును. ఈరతియే భ క్తికల్పలతయొక్క ఉత్ఫుల్ల పుష్పము, ఈ భావకుసుమ పరిమళమే ఈశ్వరుని ఆహ్వానించును. ఇందు బాహ్యాదశ, అర్ధబాహ్యాదశ, అంతర్దశ (భావసమాధి అని మూడు అంతరువు లున్నవి.

ఈభావావస్థయందే సాక్షాత్ భగవద్దర్శన స్పర్శనములు లభించును. అప్పుడు భక్తుడు భగవత్సంగ వియోగఫలము లగు హర్ష విషాదములవలన కలిగిన సంచారీ భావములచే నలంకృతుడై, లోక చక్షువున అంతర్హితుడై యుండును. ఈస్థితినే రాగానుగ భక్తి యని చెప్పగలము. నారదుడు 'సాకస్మై పరమ ప్రేమస్వరూపా' (నా. భ. సూ. ౨.) అనియు, శాండిల్యుడు 'సాపరానుర క్తిరీశ్వరే' (శాం. భ. సూ. ౨) అనియు సూచించిన దీభ క్తినిగురించియే.

ఈ భావము (రతి) రాగభక్త్యుత్థము, వైధీ భక్త్యుత్థము అని ద్వివిధము. మొదటిది ఈశ్వర ఐశ్వర్యజ్ఞానగంధశూన్యమై ప్రగాఢమై యుండును. రెండవది ఐశ్వర్యజ్ఞానయుక్తమై కించిత్తు న్యూనమైయుండును. ఈ భక్తులిద్దరును విభిన్న మగు మాధుర్యమును ఆస్వాదించుచుందురు.

ఈస్థితిని ప్రాపించిన భ క్తియందు మరల అహైతుకి ఉజ్ఝిత, జ్ఞాన, శుద్ధము అని అవాంతరవిభాగములున్నవి. ఈశ్వరునినుండి ఎద్దానిని అభిలషింపకయే, మనస్సునుఅర్పించుట అహైతుకీ భ క్తి. దీనికి ప్రహ్లాదుడు దృష్టాంతము. ఉజ్ఝితభక్తి

యుండు శరీరము సంపూర్ణముగ విస్మృతమై, సర్వత్ర ఈశ్వర స్ఫూర్తి దృష్టమగును. వంశవనమును గాంచి బృందావనము, నదిని గాంచి యమున, తమాలవృక్షమును గాంచి శ్రీ కృష్ణుడే యను ప్రత్యయము శ్రీ చైతన్యదేవునకు కలిగెడిది. ఇయ్యదియే ఉజ్ఝిత భక్తి, 'ఈయన శ్రీ కృష్ణుడు' అని కాని, 'ఈయాస్థలముల ఈయాలీలలు జరిగినవి' అని కాని వినినతరువాత, అనగా తత్సంబంధమగు జ్ఞానముగలిగినతరువాత భక్తి లభించిన దానిని జ్ఞానభక్తి యందురు. భగవత్ప్రీతికరములగు కార్యములనుగాక జీవితమున మఱి నిర్వహింపదగిన దేమియు లేకున్న, ఆస్థితి శుద్ధ భక్తి యనబడును. గోపబాలకులు శ్రీకృష్ణుని కెట్టికష్టము కలుగకుండ జూచెడివారు. ప్రేమభక్తియందు ఈశ్వరుడే పతిగ భావింపబడును.

ఈభక్తులు శాంత, దాస్య, సఖ్య, వాత్సల్య; మాధుర్య భావముల నాశ్రయించి పంచవిధములుగ జెప్పబడుదురు, (13) ఈ భావపంచకము విభావ, అనుభావ, వ్యభిచారిభావములతో గూడి స్థాయిభావమునంది, శాంత, దాస్య, సఖ్య, వాత్సల్య, ఉజ్జ్వల రసములుగ పరిణతినందును. ఈ రసము లన్నియును వ్రజేంద్రనందనుడగు శ్రీకృష్ణునియందే పరాకాష్ఠ నందుచున్నవి. అష్టసాత్త్విక ప్రేమ యనబడును. ఇట అష్టవిధములగు సాత్త్వికవికారము లుండును. (14)

---

13. నారదుని దాస్య, సఖ్య, వాత్సల్య, కాంతాసక్తులతో వీనిని పోల్చనగును.

14 యే చిత్తంతనూం చ క్షోభయంతి, తే సాత్త్వికాః. తే అష్టౌ. స్తంభ, స్వేద, రోమాంచ, స్వరభేద, వేపథు, వైవర్ణ్యాశ్రుప్రలయాః ఇతి. తే

ఈ ప్రేమ సమర్థ, సమంజస, సాధారణి, ఏకాంగి అని చతుర్విధము. తనకు సుఖము లభించినను లభింపకపోయినను, ప్రభువు సుఖముగ నున్న చాలుననుకొనుట సమర్థప్రేమ. దీనికి దృష్టాంతము శ్రీరాధిక. ప్రేమాస్పదుని బొంది ఇరువురము సుఖింత మనుకొనుట సమంజస. గోపికలు దీనికుదాహరణము. ప్రభువుసుఖము నంతగ లెక్కచేయక నేను సుఖముగనున్న చాలు ననుకొనుట సాధారణి. చంద్రావళి దీనికుదాహరణము. ప్రేమ ఒకేవైపున నుండుట, అనగా ప్రేమించినవానిచే మరల ప్రేమింపబడకుండుట ఏకాంగి.

నదులన్నియును సముద్రమున గలిగియు నట్లు, రసముల న్నియు కృష్ణభక్తిరసమున. ఏదోయొకతీరుగ కృష్ణభక్తికితోడ్పడ నిది రసముగాదు. దానిని వైష్ణవ ఆలంకారికులు రస మనరు. కృష్ణానురాగవ్యతీతమగు అనుభూతి రసముకాదు.

సాహిత్యదర్పణకారుడగు విశ్వనాధ కవిరాజు—

" విభావేనానుభావేన వ్యక్తః సంచారిణా తథా,
రసతామేతి రత్యాదిః స్థాయీ భావః సచేతసామ్."

అని వచించియుండెను. ఇటసూచింపబడిన ప్రేమ నాయికా నాయకుల మధ్యనే ఆబద్ధము. వీరుమనుష్యమాత్రులు అథవా, సంపూర్ణముగ నరత్వమును బొందిన దేవతలు. దీనిని

ధూమాయితా జ్వలితా దీప్తా ఉద్దీప్తాః సుదీప్తా ఇతి పంచవిధా యథోత్తర సుఖదాః స్యుః.

(శ్రీరామకృష్ణలీలాప్రసంగకారు డుదాహరించినది)

ప్రేమయనుటకంటె కామమనుటయే మేలు. ఈ కామవృత్తి నవలంబన మొనర్చుకొనియే సంస్కృతకవులు కావ్యనాటకము లను నిర్మించిరి. (అటనట దీనికి వ్యతిక్రమమున్న నుండవచ్చును.) ఈ కామమునే లోకమున ప్రేమయని హర్షించుచుందురు. మఱికొందఱు స్వదారేతరప్రేమమును గర్హించి, స్వదారసన్నిహిత మగు దానిని పరమపవిత్రమగు ప్రేమ యని ఉటంకింతురు.

వైష్ణవ గోస్వాము లిద్దాని నొప్పరు. బాహ్యజ్ఞానవిరహితమును, సంపూర్ణముగ భగవంతుని పట్ల ప్రయుక్తమును నగురతి, లేక భావమే వారి లక్ష్యము. మనుష్యులపట్ల మనుష్యుల కుండు అంధమోహమును వారు ఈసడింతురు. వారు కోరునది బ్రహ్మరసాస్వాదము. 'రసో వైసః' ఇదియే వారి రసము.

"విభావైరనుభావైశ్చ సాత్త్వికైర్వ్యభిచారిభిః
స్వాద్యత్వం హృది భక్తానా మానీతా శ్రవణాదిభిః
ఏషా కృష్ణరతిః స్థాయీ భావోభక్తిరసో భవేత్." (భ. ర. సిం.)

(శ్రీ) కృష్ణరతి యను స్థాయిభావము శ్రవణాదులవలన పోషితమై, విభావ, అనుభావ, సాత్త్వక, వ్యభిచారి భావము లుగ భక్తహృదయమున దోచిస్థాయిభావమే భక్తిరసమగును. ఈ కృష్ణభక్తిరసము 'స్నేహము'తో నారంభమై, మాన, ప్రణయ, రాగ, అనురాగ, భావ, మహాభావములుగ పరిణతి నందును. మహాభావమున రూఢము, అధిరూఢము అని రెండు భేదము లున్నవి. అధిరూఢము మరల మోదన మాదనము లని ద్వైవిధ్యము. ఈ మహాభావము పరాకాష్ఠ నందిన దివ్యోన్మాద

మనబడును. (15) ఇదియే నారదుడు సూచించిన 'పరమ విరహాసక్తి.'

ప్రేమ అధికతరముగ గాఢమై హృదయమును ద్రవీభూతి మొనర్చిన స్నేహ మనబడును. స్నేహము దృఢమై నవ మాధుర్యము ననుభవింపజేయుచు, బయిటికొంత కటువుగ తోచిన మాన మనబడును. మానము వృద్ధినంది, ప్రియునియం దభేదబుద్ధిని కలిగింప ప్రణయ మనబడును. మానము పెంపొంది, కృష్ణసంగకారణము దుఃఖప్రదము, సుఖకరముగూడ నని తోచిన రాగమనబడును. రాగము ఉత్కర్షనంది, ప్రియతముడు సర్వదా అనుభూతు డగుచున్నను అతనిని "తదేవరమ్యాం రుచిరం నవం నవమ్" అను రీతిగ, క్రొంగ్రొత్తగ తోపింపజేసిన అనురాగ మనబడును. ఈఅనురాగము రాగముగనే యుండియు 'మహాభావము' యొక్క చిహ్నముల దాల్చిన భావ మన బడును. ఈ స్తరముల నన్నిటిని గర్భీకృత మొనర్చుకొనిన ప్రేమయే మహాభావము. మహాభావమే ప్రేమయొక్క తుది. దీనితోడనే ప్రేమయొక్క గతి ఆగిపోవును. (16)

---

15 భక్తిపూర్వమునుండి సాధనగ అంగీకరింపబడియున్నది కాని, దానిని రసముగ గ్రహించినవారు కనబడరు. ఈ భావ, రస నిర్వచనము సంపూర్ణముగ గౌడీయ గోస్వాముల సంపత్తి (Private Property). ఈ క్రిందిశ్లోకము ను గమనింపనగును:

"భక్తిః పూర్వైః శ్రితా, తాస్తు రసం పశ్యేద్ యదాత్తధీః
తం నౌమి సతతం రూప నామ ప్రియజనం హరేః". (భ. ర. ౧)

16. ఈ క్రమమును శ్రీరూపగోస్వామి స్వవిరచితమగు 'ఉజ్జ్వలనీల మణి' యను గ్రంథమున విశదీకరించియున్నాడు. ఈ పుస్తకమును

శ్రీ రాధికమాత్రమే ఈ మహాభావమునకు అధికారిణి. శ్రీకృష్ణుని తదితర భార్యలకుగాని, శ్రీరాధికయొక్క సఖులనబడు లలితా, విశాఖా, సుచిత్రా, ఇందులేఖా, చంపకవల్లి, శ్రీరంగదేవి, తుంగవిద్యా, సుదేవి, అనంగమంజరులకుగాని అధికారము లేదు. మనుష్యమాత్రుల్లమాట వేరుగ చెప్ప నక్కర లేదు! జీవుల కధికారము భక్తి, భావము, మఱి లభించిన ప్రేమవరకే. ఇహలోకమున జీవు డాకాంక్షింప దగిన మితి ఇంతవరకు.

అసఖ్యములగు బ్రహ్మాండము లున్నవి. వాటియందు క్రమముగ శ్రీకృష్ణుని 'ప్రకటలీల' (17) జరుగుచుండును, అట్టి జీవులు శరీరపాతానంతర మరిగి దానిని బడయుగలరు. పాంచభౌతికశరీరము మహాభావముయొక్క వేగమునకు—అంతవరకు ఎందులకు? ఒక్క భావము ప్రకాశించినను—ఆగ లేదు. తుత్తునియ లైపోవును. కనుకనే, శ్రీ రఘునాధగోస్వామి రాధికను, 'మహాభావోజ్జ్వలచింతారత్నోద్భావిత విగ్రహామ్' (18) అని వర్ణించినాడు.

...ం ...ము నిర్ణయసాగ... ప్రెస్సువారు జీవగోస్వామిటీకతో వెలువరించియున్నారు.

17. లీల ప్రకటము, అప్రకటము అని రెండువిధములు. ప్రకటలీల యన, సాక్షాత్తుగ శ్రీకృష్ణుడే లీలను సల్పుచుండుట, భక్తుని నయనగోచర మగుట అప్రకటలీల యన ఆయావిషయములను భక్తుడు ధ్యాననేత్రమున గాంచుట. ఈవిషయమును శ్రీకృష్ణదాస్ కవి రాజు తన 'చైతన్యచరితామృతము'న జెప్పెను.

18 ప్రేమాంభోజమకరందస్తవరాజః.

కాని, మహాభావమూర్తియగు శ్రీ చైతన్యదేవునియందు కూడ నియ్యది వికసించినది. ఆధునికుడును, సర్వధర్మసమన్వయ మూర్తియును నగు శ్రీరామకృష్ణపరమహంసయందుగూడ దీని వికాసమును గాంచి, వైష్ణవాచరణు డను పండితుడును, ఆయన గురువుగ ఎన్నుకొనిన భైరవీబ్రాహ్మణియును, బృందావనము నందలి గంగామాతయును ఆశ్చర్యపడి, ఆయనను అవతార పురుషునిగా ప్రకటించియుండిరి.

స్నేహమునుండి మహాభావమువఱకు గల అంతరువు లన్నియు స్థాయిభావములు. విభావ, అనుభావ, సాత్త్విక వ్యభిచారిభావములతో గలసి ఇవి రసత్వమునందును.

ఈ కృష్ణభక్తిరసము శాంత దాస్య సఖ్య వాత్సల్య మధురము లను ఐదు ముఖ్య రసములుగను, హాస్య అద్భుత వీర కరుణ రౌద్ర భీభత్సభయానకము లను సప్తగౌణరసములు గను విభజింపబడినది. ముఖ్యములగు పంచరసములు భక్తుల హృదయమున నెలకొనియుండును. గౌణరసములు ఆగంతుకములు.

ఐశ్వర్యజ్ఞాన మిశ్రరతి, కేవలరతియని మఱియొక విభాగము. శ్రీకృష్ణుని వైకుంఠాధిపతిగను, సృష్టిస్థిత్యాది అలౌకిక కార్య నిర్వాహకునిగను భావించుట మిశ్రరతి. ఈ ఐశ్వర్యజ్ఞానమువలన చిత్తము సంకుచిత మగును. భయాశ్చర్యములకు తా వున్నది. శాంతభక్తు లిట్టివారు. వీరి ఉనికి వైకుంఠముననే. గోకులాధిపతిగ భావించుట కేవల రతి. ఇట అంతరంగము సంపూర్ణముగ కృష్ణోన్ముఖమగును.

దాస్యరతియందు స్నేహ, మాన, ప్రణయ, రాగము లుండును. సఖ్యరతి అనురాగమువఱకు నడచును. వాత్సల్య రతి యందు అనురాగము పరిపక్వత నందును. మధురరతియందు ఇవన్నియును జేరి, మహాభావమగును. శాంతరతియందు ఇం దేదియునుండదు.

ఇక ఈ రసములను గుఱించి వేర్వేరుగ ఒకింత ఆలో చింతము. శాంతరస మననేమి ?

"విహాయ విషయౌన్ముఖ్యం నిజానందస్థితిర్యతః
ఆత్మనః కథ్యతే సో ప్రతవ్యభావశమ ఇత్యసౌ.
ప్రాయః శమప్రధానానాం మమతా గంధవర్జితా,
పరమాత్మతయా కృష్ణే జాతా శాంతీరతిర్మతా." (భ. ర. సిం.)

మనస్సు విషయస్పృహను పరిత్యజించి, నిజానందమున నెలయుట శమము. ఇయ్యది ప్రాయికముగ శమప్రధాను లగు వారియందు, శ్రీకృష్ణుని పరమాత్మగ భావించుటవలన నుత్పన్న మగును. ప్రేమయందుండు మమత్వబుద్ధి దీన లోటువడును.

ఈ భక్తి రసమునకు పరబ్రహ్మముగ తోచు చతుర్భుజ ధారియగు శ్రీకృష్ణుడు విషయాలంబనము. ముక్తిని బొందగోరు ఋషులు ఆశ్రయాలంబనము. మహోపనిషచ్ఛ్రవణము, నిర్జన స్థాననిషేవణము మున్నగునవి ఉద్దీపన. శాంతరసమున కుదా హరణః

"కదా శైలద్రోణ్యాం పృథులవిటపి క్రోడవసతి
ర్వసానః కౌపీనం రచితఫలకందాశనరుచిః,
హృది ధ్యాయన్ ధ్యాయన్ ముహు రిహ ముకుందా భిదమహం
చిరానందం జ్యోతిః క్షణమివ వినేష్యామి రజనీః"

బ్రహ్మర్షులు, అద్వైత సన్యాసులు శాంతభక్తులు.

ఈ శాంతరసమును శాంతశాంతము, శాంతదాస్యము, శాంతసఖ్యము, శాంతవాత్సల్యము, శాంతమధురము అని మఱి యైదు విభాగములుగ నొనర్పవచ్చును. వాని తీరును సంగ్రహముగ చెప్పుచున్నాను.

శాంతశాంతమున భయముతోఁ గూడిన శ్రద్ధ, శాంతదాస్యమున పాలనకర్త యను భావముతో నిర్వివాదముగ సేవించుట, శాంతసఖ్యమున పరస్పర వాక్యాలాపము, శాంతవాత్సల్యమున ప్రతిపాలనాభావము, శాంతమధురమున కృతజ్ఞతాజనితమగు అనిర్వచనీయభావము క్రమముగ వెలయుచుండును.

శాంతరసము శాంతశాంతముతో నారంభమై శాంతమాధుర్యమున పర్యాప్త మగుచున్నది. ఇట్లే, తదితరరసముల పట్లగూడ గ్రహింపనగును.

దాస్యరసమును 'ప్రీతి' యనికూడ చెప్పుదురు. దీని లక్షణము:

"స్వస్మాద్ భవంతి యే న్యూనా స్తే నుగ్రాహ్యా హరే ర్మతాః.
ఆరాధ్యత్వాత్మికా తేషాం రతిః ప్రీతిరితీరితా,
తత్రాసక్తికృదన్యత్ర ప్రీతిసంహారిణీ హ్యసౌ." (భ. ర. సిం.)

• తమ్ము హరికంటె తక్కువగ తలచుకొనువారు హరి అనుగ్రహమునకు పాత్రులు. వీరి రతి కృష్ణుడారాధ్యుడను జ్ఞానముతో కూడుకొనినది. ఇదియే ప్రీతిదాస్యము. కృష్ణుని ప్రతిప్రీతి, తదితర విషయముల వైముఖ్యము దీని లక్షణము,

దాస్యభక్తిరసమున సర్వగుణాధారుడగు శ్రీకృష్ణుడు విషయాలంబనము; హరిదాసులు ఆశ్రయాలంబనము; భగవంతుని చరణధూళి, భుక్తావశిష్టమగు ప్రసాదమును గ్రహించుట, భక్తసంగము మున్నగునవి ఉద్దీపనలు. ఈ దాస్యరసమున శాంతరసమునందలి గుణము లన్నియును ఉండును. అధికముగ ప్రభుజ్ఞానమున 'సేవ' నొసరుచ్చుట కూడ నుండును.

ఉదాహరణ:

"ధిగశుచి మవినీతం నిర్దయం మామలజ్జం
పరమపురుష యోఽహం యోగివర్యాగ్రగణ్యైః,
విధిశివసనకాద్యైర్ధ్యాతు మత్యంతదూరం
తవ పరిజనభావం కామయే కామవృత్తః"

—స్తోత్రరత్నమ్, ४८

మఱియు నందే—

"తవ దాస్యసుఖైకసంగినాం భవనేష్వస్త్వపి కీటజన్మమే,
ఇతరావసథేషు మాస్మభూ దపి మే జన్మ చతుర్ముఖాత్మనా." (५५)

హనుమంతుడు మున్నగువారు దాస్యభక్తులు.

దాస్యశాంతము. దాస్యదాస్యము, దాస్యసఖ్యము, దాస్యవాత్సల్యము, దాస్యమధురము అనునవి దాస్యరసాంతర్గత

ములు. దాస్యశాంతమున భయముతో ప్రభుని ఆజ్ఞ నిర్వహించుట, దాస్యదాస్యమున ప్రభుని మనస్సును మెప్పింప వ్యగ్రతతో కార్యము నొనర్చుట, దాస్యసఖ్యమున ప్రభు-భృత్యుల పరస్పరాభిప్రాయవ్యక్తీకరణము, దాస్యవాత్సల్యమున శుశ్రూష, దాస్యమధురమున ప్రభుని స్నేహస్మరణమున ప్రేమోదయము అను గుణము లుండును.

సఖ్యరసమును గోస్వామిపాదు లిట్లు నిర్వచించి యున్నారు:

"స్థాయీ భావో విభావాద్యైః సఖ్యమాత్మోచితైరిహ,
నీత శ్చిత్తే సతాం పుష్టిం రసః ప్రేయోనుదీర్యతే." (భ. ర. సిం)

స్థాయిభావమగు సఖ్యరతి స్వానుకూలములగు విభావాదులవలన భక్తుల చిత్తమున పుష్టినందిన సఖ్యభక్తిరస మనబడును. సఖ్యభక్తిరసమున సర్వగుణాధారుడగు శ్రీకృష్ణుడు విషయాలంబనము. శృంగము, వేణువు, శంఖము, పరాక్రమము మున్నగునవి ఉద్దీపనలు. కేళి, పరిహాసము మొదలైనవి అనుభావములు.

శాంతరసమునందలి స్వరూపజ్ఞానమును, దాస్యరసమునందలి సేవ అను గుణములు రెండును సఖ్యరసమున నుండును. అధికముగ విశ్వాసమయమగు ఆత్మసమజ్ఞానము, అనగా కృష్ణుని సేవించుట, కృష్ణునివలన సేవను గ్రహించుటకూడ నుండును.

ఉదాహరణ:

"శ్యామునిని గూడి కేళి జయ మందుట యన్నది లేదు, వీడుదౌ
రాముని మోయుటే ఫలము, తమ్మని పిల్చిన వానిగూడ నా
రాముని గూడి వెన్నుని పరాభవ మందగజేసి వాః పై
సాము నరించి నేడు వ్రని సర్వము దిద్గుదు, చూడు మోసఖా!")19)

[స్వకీయము]

శ్రీదామ, సుబల, భీమార్జునాదులు సఖ్యభక్తులు. సఖ్య దాస్య, సఖ్య శాంత, సఖ్యసఖ్య, సఖ్యవాత్సల్య, సఖ్యమధుర ములు అవాంతర విభజన. స్నేహప్రథమావస్థయం దగు భావో దయము సఖ్యశాంతము, సఖుడు స్నేహితున కొనర్చు ఉపచా రాదులు సఖ్యదాస్యము. వారి నడుమ జరుగు హృదయపూర్వక సంభాషణ సఖ్యసఖ్యము. భోజన వేళ దోపట్టు భావము సఖ్య వాత్సల్యము. సఖ్యమధుర మన ప్రాణస్నేహము.

వాత్సల్యరస నిరుక్తి:

"విభావాద్యైస్తువాత్సల్యం స్థాయీ పుష్టి ముపాగతః
ఏష వత్సలనామాత్ర ప్రోక్తోభక్తిరసో బుధైః." (భ. ర. సిం.)

స్థాయిభావ మగు వాత్సల్యరతి భక్తచిత్తమున విభా వాదుల వలన పరిపుష్టి నంద వాత్సల్యభక్తిరస మనబడును. వాత్సల్యభక్తి రసమునకు శ్రీకృష్ణుడు విషయాలంబనము. మాతా

---

19. ఈ విషయముల సంగ్రహించునప్పుడు వేళకు సరియైన శ్లోకము లభింపలేదు. అందువలన స్వయముగ నీపద్యమును జెప్పితిని. సాహసము క్షంతవ్యము.

పిత్రాదు లాశ్రయాలంబనము. శైశవసులభ మగు బాల్యము, మందహాసము మున్నగునవి ఉద్దీపనలు. కైశోర, శైశవ, బాల్య, పౌగండావస్థల నాశ్రయించి ఈరస ముద్భూతమగును.

ఇందు శాంత, దాస్య, సఖ్యములందలి గుణము లన్నియును. అధికముగ తన్ను పాలకునిగను, కృష్ణుని పాలింపబడు వానిగను తలచుట అను గుణముకూడ నుండును. నందయశోదాదులు వాత్సల్యభక్తులు.

ఉదాహరణ:

"బాలాయ నీలవపుషే నవకింకిణీక
జాలాభిరామ జఘనాయ దిగంబరాయ
శార్దూలదివ్య నఖభూషణ భూషితాయ
నందాత్మజాయ నవనీతముషే నమస్తే" లీలాశుక.

పూర్వరీతి ననుసరించి, ఇటగూడ పంచవిధవిభేద మున్నది. కేవలము నాపుత్రుడను భావము వాత్సల్య శాంతము. సంతాన భావముతో సేవించుట వాత్సల్య దాస్యము. ప్రసంగించుట వాత్సల్యసఖ్యము. భోజనద్రవ్యముల నొసగుట వాత్సల్య వాత్సల్యము. సర్వ విధశ్రేష్ఠత్వభావముతో గూడిన ఆవేశము వాత్సల్యమధురము.

ఇక సర్వశ్రేష్ఠమగు మధురరసమును గురించి ఆలోచింతము. మధురరసనిర్వచనము:

"ఆత్మోచితవిభావాద్యైః పుష్టింనీతా సతాం హృది,
మధురాఖ్యో భవే ద్భక్తి రసోఽసౌ మధురా రతిః" (భ. ర. సిం.)

శిశువులు మున్నగువారు ఆశ్రయాలంబనము. హాసరతి స్థాయిభావము.

యథాయోగ్యములగు విభావాదులవలన అంతరమున విస్మయరతి పరిపుష్టమయిన, అద్భుతభక్తిరసమగును. అలౌకిక కార్యసంపాదనపరు డగు శ్రీకృష్ణుడు విషయాలంబనము; భక్తులు ఆశ్రయాలంబనము; విస్మయరతి స్థాయిభావము.

ఉపయుక్తములగు విభావాదులవలన ఉత్సాహరతి హృదయమున పుష్టి నంద వీరభక్తిరస మనబడును. ఇట యుద్ధరతు డగు కృష్ణుడు విషయాలంబనము. తదనురూపులగు స్నేహితు లాశ్రయాలంబనము. ఉత్సాహరతి స్థాయిభావము.

సాధువుల చిత్తమున ఉపయుక్తములగు ఘటనల సమావేశమున పెంపెక్కిన కరుణ తన్మాయకమగు భక్తిరస మగుచున్నది. ఇట కీడును బొందబోవు కృష్ణుడును, తద్భక్తులును విషయాలంబనము. దానిననుభవించు కృష్ణుడును, భక్తులును ఆశ్రయాలంబనము. శోకరతి స్థాయిభావము.

భక్తహృదయమున ఉపయుక్తకారణముల పెంపెక్కిన క్రోధరతి రౌద్రభక్తిరస మనబడును. శ్రీకృష్ణుడును, ఆయన హితులు, అహితులును, విషయాలంబనము, సర్వవిధభక్తులు ఆశ్రయాలంబనము. క్రోధరతి స్థాయిభావము.

ఉపయుక్తకారణముల వృద్ధినందు జుగుప్సా రతియే బీభత్సభక్తిరసముగ మారును. సేవానిష్ఠ ఆశ్రయాలంబనము; భక్తులు విషయాలంబనము; జుగుప్సా రతి స్థాయిభావము.

చిట్టచివరిదగు భయానకరసమునకు శ్రీకృష్ణుడును, ఆయన స్నేహితులును విషయాలంబనము; భక్తులు ఆశ్రయాలంబనము; భయరతి స్థాయిభావము.

ఈ గౌణరససప్తకము ముఖ్యములగు పంచరసముల యందంతర్గతములై, విశేషకారణములున్నచో రూపమును దాల్చును.

పరస్పరవైరభావయుక్తములగు రసముల సంయోగమే 'రసాభాస.' ముఖ్యరసములయందలి విషయ ఆశ్రయములు విరుద్ధములగువానితో గూడిన రసాభాస యగును.

కాని, శ్రీరాధికయం దున్న మహాభావమున విరుద్ధభావ సమ్మేళన మున్నను రసాభాస అవదు. మఱి, శ్రీకృష్ణుడే ఒకే తడవ విషయము, ఆశ్రయము గూడ నైనను రసాభాస కాదు.

ఆధ్యాత్మిక ఇతివృత్తమును గాంచినచో, వైదిక బౌద్ధ యుగముల శాంతభావమును, రామాయణమహాభారతకాలమున దాస్యభావమును, భాగవత యుగమున వాత్సల్య మధుర భావములును ఉదయమై శ్రీచైతన్యయుగమున ఇవి అన్నియును పరిపుష్టి నందిన వని తెలియగలము.

ఆచార్యులలో శ్రీశంకరుడు శాంతభక్తిని, శ్రీరామానుజ మధ్వ నింబార్కులు దాస్యభక్తిని, శ్రీ వల్లభుడు వాత్సల్యభక్తిని ముఖ్యముగను, మధురభక్తిని గౌణముగను, బలదేవుడు వీనినన్నిటిని ప్రచారమొనర్చిరి, వర్తమానకాలమున నింబార్కమతస్థులు గూడ ఈ రాధాభావమును గ్రహించుచున్నారు.

సాధకదృష్ట్యా, బాలికాబాలకులకు శాంతసఖ్యభావము లును, యువతీయువకులకు మధురభావమును, ప్రౌఢులకు దాస్య వాత్సల్య భావములును ఉపయుక్తములు. వృద్ధులకిక భావసాధన యొనర్ప సమయము లేదు. కనుకనే విజ్ఞులు—

"అద్యైవ కురు యచ్ఛ్రేయో వృద్ధ స్సన్ కిం కరిష్యసి,
స్వగాత్రాణ్యపి భారాయ భవంతి హి విపర్యయే"

అని ఆదేశించియున్నారు.

తంత్రశాస్త్రము ప్రవచించు పశు, వీర, దివ్యభావములు గూడ ఈ సందర్భమున ఆలోచనార్హములు. మఱియు, తంత్ర ములు సఖ్య, వాత్సల్య, మధురభావములకు ప్రతిభావము లన దగు సఖీ, మాతృ, వీరభావముల నుపదేశించుచు మఱికొన్ని సాధనమార్గముల ననుగ్రహించుచున్నవి. వైధీభక్తిని పశుభావము తోడను, మహాభావమును దివ్యభావముతోడను పోల్పవచ్చును. తంత్రముల 'భాగవతీ తనువు', వైష్ణవశాస్త్రముయొక్క 'అప్రా కృత' (సిద్ధ) దేహమును ఒకేరీతిగ శౌందినవి. వైష్ణవుల 'హరే ర్నామైవ కేవలమ్', తాంత్రికుల 'జపా త్సిద్ధిః' అనునవి ధ్వ ని ప్రతిధ్వనిమాత్రములు. ప్రపంచమున మానవుల మధ్యనుండు లౌకిక సంబంధములను భగవత్పరమొనర్చి తద్దర్శనలాభ మొనర్పజేయుటయే భావసాధనయొక్క హృదయమైన-సంఘ మున పరస్పర విరుద్ధము లని తేలికగ తలచబడు ఈ శాస్త్ర ములు రెండును పరస్పర పూరకము లగుచు జగచ్ఛ్రేయము నభిలషించుచున్న వని నుడువగలము,

అభారతీయ మతముల—ముఖ్యముగ క్రిష్టియన్ మహమ్మదీయమతముల—గనబడు భక్తిసపరిశీలించిన, ప్రాయికముగ నయ్యది శాంతభావముననే అంతర్గతమగును. సాంగ్ ఆఫ్ సాలొమన్, మధ్యయుగ క్రిష్టియన్ సాధకుల ప్రవచనములను; సుఫీసాధకుల గీతములను గాంచిన మధుర భక్తియొక్క అభివ్యక్తి కానబడును. ప్రాచీనుడగు 'ప్లాటినస్' వచించిన 'A harmonious choral danceround The one' శ్రీమద్భాగవతాకారుని 'రాసలీల'ను స్ఫురింపజేయుచున్నది. ఇట్లే అర్వాచీనుడగు స్విస్ బరన్ వాక్యములనుండికూడ ఏకార్థబోధకము లగు వానిని పెక్కింటిని గాంచగలము. ఇట్లే టెరెసా క్రీస్తుప్రభువునితో తన్నభేదముగ తలచుకొనుట, క్రీస్తుప్రభువు 'I and My Father are one' అనుట, శ్రీ చైతన్యుడు 'ముఇ సేయి' అనుటను జూడ 'ముహురవలోకిత మండనలీలా, మధురిపు రహమితి భావనశీలా' అని శ్రీ జయదేవుడు పల్కిన వాక్యములును, 'అనుఖన్ మాధవ్ మాధవ్ సౌజరితే సుందరీ భేలామాధాఇ' అని విద్యాపతి వచించిన వాక్యములును సహజముగనే స్మరణపథమున బడగలవు. న్యూమన్ పండితుని వాక్యము లింకను స్పష్టతరములు, (21) ఈ సందర్భమున దక్షిణదేశమందలి ఆళ్వారులు, నాయనారుల జీవితములు, ప్రవచనములుగూడ అనుసంధానయోగ్యములు.

---

21. "If thy soul is to go on into higher spiritual blessoddness, it must become a woman; yes, however manly though you may be among men." —Newman.

ఫిలో, క్లెమెంట్, బెర్నార్డు, రుమీ, హాఫీజ్, బ్లేక్ మున్నగు భావసాధకులను గుఱించి విశేషముగ తెలుసుకొనగోరువారు Mrs. Under Hill గ్రంథములను గాంచనగును.

పూర్వవర్ణితమగు భావసాధనయొక్క చరమపరిణతియే ప్రేమ. ఈ ప్రేమసూర్యోదయమైన తోడనే తదితరపురుషార్థ నక్షత్రములు విలీనమైపోవును. ఇట అనుచ్ఛిత్తిధర్మియగు భగవద్దర్శనము లభించును. ఈస్థితియందు భక్తుడు పొందు ఆనందమును వర్ణించుట అసాధ్యము. అత డుండు స్థితినిగూడ వర్ణింపజాలము. కాని, 'స్వదేహోఽప్యస్తి నాస్తి వా నాను సంధత్తే' అని చెప్పగలము . ఈశ్వరు డిట్టి భక్తునితో 'అజితోఽపి జితపవ వర్తే' అను నని నుడువగలము. ఇంత కెక్కుడుగ 'ప్రేమ'ను గురించి చెప్ప అర్హతగాని, అధికారముగాని నాకు లేదు.

సారతత్త్వ మియ్యది: అహంకారమునకు రెండు వృత్తులున్నవి. అవి అహంతా, మమతలు. జ్ఞానమువలన నిది లయమైన మోక్షము. దేహగేహాదివిషయముల వ్యాపృతమైన బంధము. "నేను ప్రభువుయొక్క దాసుడను, దయాగుణ మహోదధియగు భగవంతుడే నాకు సేవనీయుడు" — ఈవిధమగు ప్రేమ లభించిన నయ్యది బంధమోక్షముల కతీతమగు పురుషార్థ చూడామణి యనబడును. (22)

ప్రేమోదయ క్రమము—అత్యంత గాఢముగ స్వభావరూపమును దాల్చిన 'అహం మమ' వృత్తులయం దెట్లో, అదృష్టవశమున "భగవంతుడే నాకు సేవనీయుడు, సంసారమున నుండియే భగవంతుని సేవింతును" అని శ్రద్ధ జన్మించిన భక్త్యధికారము లభించును, సాధుసంగ ఫలముగ ఈ పారమార్థికవృత్తి

---

22. వర్తమాన వాఙ్మయమున పరమపవిత్రమగు ఈ ప్రేమశబ్ద మెంత తుచ్ఛముగ వాడబడుచున్నదో గమనింపనగును.

బలీయ మగును. తత్ఫలము భజనక్రియ. భజనక్రియానిరతుని వృత్తి పరమార్థవస్తువున ఏకదేశముగను, వ్యవహారముల 'ప్రాయికము' గను నుండును. నిష్ఠాఫలముగ ఈ వృత్తి విపర్యయము నంది పరమార్థవిషయమున ఆత్యంతికముగను, వ్యావహారికవిషయముల ఏకదేశముగను వ్యవసించును. ఆసక్తి కలిగిన, పారమార్థికవిషయమున గంధమాత్రముగనున్న వృత్తి పూర్ణమై, వ్యావహారికవిషయముల గంధమాత్ర మగును. భావోదయమైన ఈవృత్తి ఆత్యంతికమై వ్యవహారవిషయముల ఆభాసమాత్రముగ నుండును. ప్రేమ లభించిన, ఈ అహంకారమమతావృత్తులు పరమార్థవిషయమున పరమాత్యంతికమై, వ్యవహారసంబంధము సంపూర్ణముగ తొలగిపోవును. ఈ స్థితియే పంచమపురుషార్థమగు ప్రేమ. (23)

భజనయందు ఈశ్వరధ్యానము వ్యావహారికవిషయగంధయుక్తమై క్షణికముగ నుండును. నిష్ఠయందు వ్యావహారికగంధమాభాసమాత్రముగ నుండును. రుచి జన్మించిన వ్యావహారికగంధము సంపూర్ణముగ తొలగిపోయి, ధ్యానము బహుకాలవ్యాపి యగును. ఆసక్తియందు ధ్యాన మత్యంతగాఢమగును. భావ స్థితియందు ధ్యానమాత్రముననే భగవత్స్ఫూర్తి. ప్రేమయందు స్ఫూర్తివైలక్షణ్య ముండును. ఇట ఈశ్వరదర్శనము లభించును.

---

23. ఈ వైష్ణవ గోస్వాములు ౧. సాలోక్య, ౨. సార్ష్టి, 3. సామీప్య, ౪. సారూప్య, ౫ సాయుజ్యముక్తుల నంగీకరించుచున్నను 'ముక్తి' వీరి ఆదర్శము కాదు, ప్రేమపూర్వకమగు లీలారసాస్వాదనమే ఆదర్శము.

ఈ విషయములను దృఢపరచు శాస్త్రీయ ప్రమాణములకు కొఱత లేదు. ప్రమాణముల నపేక్షించిన, అనుభవ పథము కర్కశమే యగును. (24) కావలసినది సాధన. అయినను ప్రమాణములనపేక్షించిన—

"తస్మింస్తదా లబ్ధరుచే మహామతే" అను శ్రీమద్భాగవత శ్లోకమున రుచియును, "గుణేషు సక్తం బంధాయ రతం వా పుంసి ముక్తయే" అను శ్లోకమున ఆసక్తియును, "ప్రియశ్రవస్యంగ మమాభవద్రతిః" అను శ్లోకమున రతియును, "ప్రేమాతిభర నిర్భిన్నపులకాంగోఽతినిర్వృతః" అను శ్లోకమున ప్రేమయును, "తావత్ పిబం త్యవితృషో నృపగాఢకర్ణైస్తాన్ నస్పృశంత్యశనతృడ్ భయశోకమోహాః" అను శ్లోకమున రుచ్యనుభవమును "గాయన్ విలజ్జో విచరేదసంగః" అను శ్లోకమున ఆసక్త్యనుభవమును, "యథా భ్రామ్యత్యయో బ్రహ్మన్" అను శ్లోకమున రత్యనుభవమును, "ఏవం వ్రతః స్వప్రియనామ కీర్త్యా" అను శ్లోకమున ప్రేమానుభవమును, "ఆహూత ఇవ మే శీఘ్రం దర్శనం యాతి చేతసి" అను శ్లోకమున స్ఫూర్తియును, "పశ్యంతి తే మే రుచిరాణ్యంబసంత" అను శ్లోకమున సాక్షాద్దర్శనమును, "తైర్దర్శనీయావయవైరుదార విలాసహాసేక్షిత వామసూక్తైః" అను శ్లోకమున దర్శనావస్థయును, "స్వభావే వాసో యథా పరిసృతం మదిరామదాంధః" అను శ్లోకమున దర్శనమును బొందిన

అందు, సాయుజ్యమును అత్యంత నికృష్టముగ తలతురు వీరి సాయుజ్య నిర్వచనమును గాంచిన సాంఖ్యుల 'ప్రకృతిలయము' గుర్తుకు వచ్చును.

24. "ప్రమాణాశ్రయా హ్యనుభవవర్త్మ పారుష్యాపాదకత్వాత్" — మాధుర్యకాదంబిని (అష్టమవృష్టిః)

నాని ఆచార వ్యవహారములును వర్ణింపబడినవని ప్రమాణ సంగ్రహము.

ఏమహాపురుషుల ప్రభావమువలన ఈ నవ భక్తిమార్గము ప్రవర్తిత మయ్యెనో, వారినామములను పేర్కొనకపోయిన, ఈ చర్చ అసమాప్తముగనే యుండిపోవును.

ఈ భక్తిసూర్యోదయమును జగత్తునకు సూచించిన శుక తార శ్రీమాధవేంద్రపురి. ఈయనపేరు మధ్వ గౌడీయ సంప్రదాయమున పదునాలుగవదిగ పఠింపబడుచున్నది. ఈయన నీల మేఘమును గాంచి భావావేశము నందెడువాడు. ఈయనశిష్యులగు శ్రీ ఈశ్వరపురి, కేశవభారతులే శ్రీ చైతన్యదేవుని మంత్ర సన్యాసగురువులు,

శ్రీ చైతన్యదేవుడు క్రీ. శ. ౧౪౮౫ న జన్మించెను. ఇరువదినాల్గవయేట సన్న్యాసమును గ్రహించెను. ఉద్దేశ్యము కేవలము భగవన్నామప్రేమలను ప్రచారమొనర్చుట. ప్రయాగ యందు శ్రీరూపగోస్వామిని, కాశీయందు సనాతనగోస్వామిని, ఖర్దాయందు నిత్యానందులను, శాంతిపూరున అద్వైతుని, నవ ద్వీపమున శ్రీవాసుని, శ్రీఖండమున నరహరిని ప్రచారమొనర్ప నియోగించి, చైతన్యదేవుడు తాను దక్షిణ, పశ్చిమభారతముల నామమాహాత్మ్యమును ప్రచార మొనర్చెను. ఉపన్యాసములు, గ్రంథములు ఈయన కక్కరకురాలేదు. కేవలము తన జీవిత మాధుర్యమువలననే వందలకొలది జనుల నాకర్షించి, వారికి విమలమగు ప్రశాంతినొసగెను. ఈయన శేషజీవిత మంతయు పూరీ (జగన్నాథము) యందు గడచెను. శ్రీ ప్రతాపరుద్ర గజ పతి సంపూర్ణముగ చైతన్యదేవుని పాదపద్మముల నాశ్రయించు కొని యుండెడివాడు.

చైతన్యదేవుడు క్రీ.శ. ౧౫౩౩ర న అంతర్ధానమునందెను. ఈయనచరిత్రమునకు సంబంధించిన మహాపురుషులయొక్కగాని, సాధుపురుషులయొక్కగాని పేర్లను దెల్పుట కిట చోటులేదు.

చైతన్యదేవుని యనంతరము షడ్గోస్వాము లనబడు శ్రీరూప, సనాతన, రఘునాథ, రఘునాథభట్ట, గోపాలభట్ట, జీవగోస్వాములపై ఈ ధర్మప్రచార భారము పడెను. వీరు బృందావనమును తమ వాసస్థానముగ నొనర్చుకొని పెక్కు గ్రంథములను సంస్కృతమున విరచించియుండిరి. అప్పటికే శ్రీకృష్ణదేవుని లీలాభూమియగు బృందాభూమి విస్మరింపబడెను. వీ రద్దానిని పునరుద్ధరించి, మందిరములను ప్రతిష్ఠించిరి. నేడు బృందావనమున గోకుల గోస్వాము లనబడు వల్లభమతస్థుల సంఖ్య ఎక్కుడుగ నున్నను, బృందావనమును మరల వెలుగుకు దెచ్చిన గౌరవము షడ్గోస్వాములకే చెందును.

క్రీ. శ. ౧౫౫౧ లో రూపసనాతనులు లోకనాథ, గోపాల, కృష్ణదాస, రఘునాథ, జీవగోస్వాములపై ఈ ధర్మ ప్రచారభారము నుంచి ఇహమునువీడిరి. తరువాత శ్రీనివాస, నరోత్తమ, శ్యామానందులనువారు బృందావనమున కరిగి, క్రమముగా గోపాలభట్ట, లోకనాథ, జీవగోస్వాముల శిష్యత్వ మును గ్రహించి, వంగ ఓఢ్రదేశముల నేతన్మత ప్రచార మొనర్చిరి.

నరోత్తమదాస, గోవిందదాస, జ్ఞానదాస, రాయి శేఖరు లనువారు వంగభాషలో పదములను సమకూర్చి శ్రీచైతన్యదేవుని జీవితమును శ్రీకృష్ణుని జీవితముతో నభేదముగ నిరూపించిరి. ఈ జాతీయములగు పదములు వేలకువేలుగ నున్నవి. శ్రీకృష్ణుడే రాధయొక్క మహాభావమును ఆస్వాదింప చైతన్యదేవు

డయ్యెను. శ్రీరాధాకృష్ణుల సమ్మేళనావతారమే చైతన్యచంద్రు డని తరువాతివారు విశ్వసింపజొచ్చిరి.

శ్రీచైతన్యదేవుని జీవితకాలమున శ్రీమద్భాగవతము, శ్రీకృష్ణకర్ణామృతము, బ్రహ్మసంహిత (25) అను గ్రంథములు ప్రమాణముగ నెంచబడుచుండెను. కాని, తరువాత సంస్కృతమునను, వంగభాషయందును కొన్ని గ్రంథములు చైతన్యదేవుని జీవితమును, సంప్రదాయతత్త్వమును వివరించుచు వ్రాయబడెను.

శ్రీజయదేవ, చండీదాస, విద్యాపతుల పదములలో సూచింపబడిన మహాభావము చైతన్యునియందు సంపూర్ణముగ నభివ్యక్తమయ్యెను. నేటికిని వంగ, ఓఢ్ర దేశవాసులకు భగవంతుడనిన శ్రీ చైతన్యదేవుడే స్ఫురించుచున్నాడు.

"సంప్రదాయరక్షణార్థము వీరు శ్రీమధ్వాచార్యులను పరమగురునిగ గ్రహించినను మధ్వునిప్రబోధములతో దీని కేమియును సంబంధము లేదు. ఇదంతయు శ్రీచైతన్యదేవునియొక్కయు, తదనుచరులయొక్కయు సృష్టి-దానము" అని వంగదేశీయ పండితుల అభిప్రాయము.

"అనర్పితచరీం చిరాత్కరుణయావతీర్ణః కలౌ
సమర్పయితుమున్నతోజ్జ్వలరసాం స్వభక్తిశ్రియం,
హరిః పురట సుందరద్యుతికదంబ సందీపితః
సదా హృదయకందరే స్ఫురతు వః శచీనందనః"॥
(విదగ్ధమాధవమ్, ౧-౧౨.)

---

25. చివరి గ్రంథముల కంటెని చైతన్యదేవుడు దక్షిణభారతమునుండియే సంగ్రహించెను.